





శ్రీసద్గురవేనమః.

సుజ్ఞానరత్నావళియను

వేదాంతకీర్తనలు.

ఇది శ్రీసద్గురు శిష్యపరంపరలో సుకాంతిన

పోళల - శేషాచలమునాయనివారిచేతను

తొల్లింటిపెద్దలచేతను

రచియింపంబడిన

౧౨౦. తత్వకీర్తనలను

జక్కగాపరిశీలించబడి

రాగతాళములతోడ

దస్తూరి:

వె. నా. జాబ్లిముద్రాక్షరశాలయందు

అచ్చువేయించి ప్రకటింపంబడియె.

మూడవకూర్పు ౨౦౦౦ - ప్రతులు

పోళల శేషాచల నాయడు
SN

OFFICE OF THE REGISTRAR OF BOOKS
19 JUL. 94

రిజిస్టరు కాపీరైట్.

1894 సం॥ జూలై నెల 26వ తేదీ.

Registered Copy-Right.

Price 6 - Annas. వెల ౬ - అణాలు.

15
A54
15408

శ్రీసద్గురవేనమః.

ప్ర క ట న ప త్రి క.

శ్రీమచ్చెన్నపురంబున, పెద్దినాయనిపేట నాటుపిళ్లారి గుడివీధి [illegible] వాటసంఖ్య (౩౩)గల మందిరంబున,

	వెలలు.	పోస్టేజి.
[illegible]. టీ. తా. గురుగీత ...	౧-౨-౦	౦-౧-౦
శ్రీశి[illegible]మదీక్షితీయమను అచలగ్రంథం ...	౧-౦-౦	౦-౦-౬
షు[illegible]గుణతత్వ కందార్థ తాత్పర్య[illegible]రం	౦-౧౩-౦	౦-౧-౦
శ్రీక[illegible]బోధామృతమను ౧౩-రాజ[illegible]లు	౦-౧౩-౦	౦-౧-౦
షడ్చ[illegible]ల ఇంద్రజాలప్రక[illegible] ...	౦-౨-౦	౦-౧-౦
శ్రీవశిష్ఠ[illegible]సంవాదం ఆ[illegible]మా[illegible] ...	౦-౨-౦	౦-౧-౦
శ్రీకృష్ణార్థ[illegible]దర్శ పర[illegible]మార్గము ...	౦-౨-౦	౦-౦-౬
శుకపంచవింశతియను చిలుకచెప్పిన కథలు	౦-౨-౦	౦-౧-౦
భక్తవిజయంబను మహాపతివ్రతలకథలు ...	౦-౬-౦	౦-౦-౬
ఉషాపరిణయము	౦-౬-౦	౦-౦-౬
నృసుమహారాజు చరిత్రం	౦-౪-౦	౦-౦-౬
యోగానంద చరిత్ర	౦-౪-౦	౦-౦-౬
అద్వైతరహస్యం	౦-౩-౦	౦-౦-౬
ఆత్మవిలక్షణసారం	౦-౩-౦	౦-౦-౬
ఆంధ్రపంచీకరణము	౦-౩-౦	౦-౦-౬
నిర్గుణసుమరాయ శతకము	౦-౧-౦	౦-౦-౬
అచలగురుగీతాశతకము	౦-౧-౦	౦-౦-౬
బసవశతకం	౦-౧-౦	౦-౦-౬

ఈరిజిష్టరు గ్రంథములన్నియు నీక్రిందసంతకముచేసి వారియొద్ద విక్రయింపఁబడును.

ఇట్లు,

గ్రంథకర్త.

[illegible] పోకల - శేషాచలమునాయుఁడు.

విషయసూచిక.

ముందుఅచ్చువేయబడిన ౧౦౮ - తత్వకీర్తనలతోడ మఱల ౧౨-తత్వకీర్తనలు మేలుకొల్పులతోడ చేర్చఁబడి మొత్తం ౧౨౦ తత్వకీర్తనలు అచ్చుకూర్పించి ప్రచురింపంబడియె.



శిష్యుఁడు

వేంకట్రావు.



అచల గురుఁడు

పోకల - శేషాచలమునాయుఁడు

శ్రీసద్గురవేనమః

సుజ్ఞానరత్నావళియను

వేదాంతకీర్తనలు.

శ్రీమద్వేదాంత ప్రవర్తకులును, సచ్చిదానంద స్వరూపులును, మహాయోగపురుషులును, అష్టాంగయోగ సమాధి నిష్ఠా గరిష్ఠులును, జ్ఞాన విజ్ఞాన సంపన్నులును అయిన పెద్దలచేత రచియింపంబడిన తత్వకీర్తనలు.

పోతులూరి వీరబ్రహ్మముగారి కీర్తనలు.

(౧.)—రాగము నాదనామక్రియ - అటతాళము.

పల్లవి.

ఓంనమః శివాయసిద్ధమైనాపదవి - ఓంకారమేదిరా స్వామి ॥

అనుపల్లవి.

ఒనరుగా త్రికూట భ్రూమధ్య మందున్న వాడెవ్వడో చూడరోరి ॥

చరణములు.

అ ఆలు పదియాఱు అక్షరంబులకాది హారుడెవ్వడో చూడరోరి - అహంకారమను చిలుక హంసతో గూడుకొని ఆడించుచున్నాడురోరి ॥ ఓంనమ ॥ క ఖాలు పదిరెండు పర్వములుచేసుకొని కర్ణమేసుకచూడరోరి - కదిసిరేకులతుదను కాంతయొకటున్నది కరకంతు జెలుగురా యోరి ॥ఓంనమః॥ తథదధాయనె తత్వములమేలెఱిగి తలుపు తీ

నుకచూడరోరి - తెరతేరకాడు యీదేవాలయంబులో తే
టగానున్నాడురోరి ॥ఓంనమ॥ యరలవ నారాయణ పరబ్ర
హ్మమితడనుచు నీశ్వరీయీశ్వరుడురోరి-శివసహాయ నేశివ
పోతులూరయ్యసాక్షిగాయున్నాడురోరి ॥ఓంనమశివాయ॥

(౨.)—రాగము ఇంగ్లీషువర్ణ మెట్టు.

పల్లవి.

శివపంచాక్షరిమంత్రం - పర - శివయోగులకే జపసూత్రం।

అనుపల్లవి.

అవిరళయోగంబందిన వారికి - ఆరింటిమీద చిద్రూపం ॥శి॥

చరణములు.

ఐదుముఖంబుల పెనగింది అయిదక్షరముల నమరింది-
అయిదు అయిదులు యిరువైదైనై అఖండ తేజంబీ మం
త్రం ॥శివ॥ మూడుమాత్రలోవలది సాకారం మూటి నడుమను
శ్రీకారం - చూచేదంతయు సాకారం చూపునిలిపితే నిరా
కారం ॥శివ॥ సుషుమ్నాంతమున గురుతేజం అష్టకమలమున
శివపూజం - వేయికమలమున మహాపూజం-గురువీరేశుని
ఘనతేజం ॥శివపంచాక్షరి మంత్రం॥

(౩.)—రాగము నాదనామక్రియ - ఏకతాళం.

పల్లవి.

ఎంతమంచిగురుడుదొరికెనే - ఓయమ్మలార ॥ఎంత॥

అనుపల్లవి.

ఎంతమంచి గురుడు దొరికె అంతరంగమందు నన్ను
చింతలేక గురునిపాదము చెంతజేరియుండుమనెనే ॥ఎంత॥

చరణములు.

కన్నులు వీనులుమూసి గాలిరాకపోకదెలిసి - పున్నమ వెన్నెలబైట కన్నుదెరచిచూడుమనె ॥ఎంత॥ పంచకోశము లుబాసి పంచముద్రలన్నిరోసి - పంచవింశతి తత్త్వమావల బట్టబైటజేరుమనె ॥ఎంత॥ పరముమహాత్ముడు బ్రహ్మమే నారాయణుడు- ధరలో శివపోతులూరిదైవరాయుడొక్క డనె ॥ ఎంతమంచి గురుడు దొరికెనే ॥

(౪.)—రాగం కాంభోజి - అటతాళము.

పల్లవి.

చెప్పెదగురుమహిమ తెలసినంతటమీరు తెలుసుకోండి ॥

అనుపల్లవి.

విప్పిచెప్పగనేనెంతటివాడను - శరణంటివొప్పుకోండి ॥చె॥

చరణములు.

చింతమానుమీద చేమంతిపూశెను తెలుసుకోండి- ఆ చేమంతిమీదను చెంగల్వపూశెను తెలుసుకోండి ॥చెప్పెద॥ భూరుహమున రెండు పుట్టలుగలవయ్యా తెలుసుకోండి- ఆపుట్టలలో రెండు పెనుబాములున్నవిపట్టుకోండి ॥చెప్పెద॥ పట్టుకొనినమీద పైగా రెండుగుండ్లు తెలుసుకోండి - ఆ గుండ్లమీద నొక్కగూబ కూర్చున్నది తెలుసుకోండి ॥చె ప్పెద॥ మూడుమూలలపెట్టె మూతదీసె నేర్పు నేర్చుకోం డి - ఆమూతదీసితె పెద్దభూతము గనుపడును తెలుసుకోం డి ॥చెప్పెద॥ భూతముకత్తిన జ్యోతియొక్కటికలదు తెలు సుకోండి - ఆజ్యోతి పరబ్రహ్మం శివపోతులూరయ్య తెలు సుకోండి ॥చెప్పెద॥ తెలిశినవారికి తేనెమామిడిపండు తె

లుసుకొండి - తెలియని వారికి విషముష్టిపండని తెలుసు
కొండి ॥చెప్పెద॥

(౫.)—రాగం ముఖారి - ఏకతాళము.

పల్లవి.

ఊదెతిత్తులపైగానుండె - ఉన్మణి తెలియర- ఓరన్నా ॥

అనుపల్లవి.

తిత్తులనడుమను చక్షులమీదను-చీకటిగొట్టర-ఓరన్నా॥ఊ॥

చరణములు.

చీకటిగొట్టను తోకనాలుక తీసుక లేపర-ఓరన్నా - తీ
సుకలేపితె కాకకుపాముచిట్టున లేచుర - ఓరన్నా ॥ఊదె॥
శంఖుచక్రముల నట్టనడుమ ఆశేషుని లేపర- ఓరన్నా - ఓం
కారించుకయున్నది పాము కొంకక లేపర-ఓరన్నా ॥ఊదె॥
ఆరుచక్రముల కావలయీవల లోపలవెలుపల-ఓరన్నా -
ఆరుచక్రముల జెనుచుక పాము - అధోముఖంబై -ఓర
న్నా ॥ఊదె॥ రెండుచక్రములు విడిబడియున్నవి కుండలి
లేపర - ఓరన్నా - రెంటికిసూత్రము మలిచుట్టొక్క టె
లేపె పోతులూరి వీరన్నా ॥ఊదె॥

(౬.)—రాగం ధన్యాసి - ఏకతాళము.

పల్లవి.

చిల్లర రాళ్లకు మ్రొక్కుచునుంటె -
చిత్తము చెడిపోను రేవోరే ॥

అనుపల్లవి.

చిత్తమందునచిన్మయజ్యోతిని - జూచుచునుండుటసరేసరే ॥

చరణములు.

ఒక్క ప్రొద్దులనియెందుచునుంటె- ఒనరుగచెడుదువు- ఒరేఒరే - ఏకమైన యాత్మవైభవమూర్తిని జూచుచునుండుట-సరేసరే ॥చిల్లరరాళ్లకు॥ నీళ్లలోమునిగి గోణగుచు నుంటె నిలకడ చెడునుర-ఒరేఒరే - నిలకడనుండె నిర్మలజ్యోతిని జూచుచునుండుట-సరేసరే ॥చిల్ల॥ బాధగురువులపంచనుజేరితె భావముచెడునుర - ఒరేఒరే - భావమందున బ్రహ్మకాంతిని జూచుచునుండుట-సరేసరే ॥చిల్లర॥ భూములుఅడవులుతిరుగుచునుంటెబుద్ధులుచెడునుర-ఒరేఒరే- బుద్ధిలోవుండేపున్నమచంద్రుని జూచుచునుండుట-సరేసరే॥ చిల్లర॥ వీరయ్య చెప్పినవాక్కును నమ్మితె వివరము తెలుసును-ఒరేఒరే - వివరమందుండే విగ్రహమూర్తిని జూచుచునుండుట- సరేసరే ॥చిల్లర॥

(౭.)—రాగం మాయామాళవి - ఆదితాళము.

పల్లవి.

కాశికి పోవలెనాతీర్థము - మోసకరావలెనా ।

అనుపల్లవి.

కాశితీర్థముకన్నులనున్నది-బేశికన్ను శివకాశిగనున్నది॥

చరణములు.

అంగములోపలను కుండలిసంగముదాపునను - గంగాయమున పొంగుచుపారగ - రంగుగనడుమను లింగదుండగను ॥కాశికి॥ కోనకుపైగాను తీర్థస్నాన గురియగాను-వేనుమరచి నీవుకానకటిరిగెవు - లోనవెదకి శివధ్యానము చేయక ॥కాశికి॥ భావములోపలను జీవునితావు తెలియకను-

జీవగుణంబులు చిక్కవిడిచితా- జీవబ్రహ్మము తావుదెలిసి తె ॥కాశికి॥ వాశిగతనలోను - కాశి నివాసుడుండగాను - జేసిన పాపము బాసిపోవునని - కాశికిపోదురు నివాసుని గానక ॥కాశికి॥ పొందుగ ధరలోను వీర గోవిందు డుండ గాను - అందమైనగురు ఈశ్వరిపాదము - అంటితె కైలా సమందేయున్నది ॥కాశికి॥

(౮.)—కాంభోజిరాగము - అటతాళము.

పల్లవి.

నడిమికంటిలోన నారాయణుండున్నాడు - నాతులారా ।

అనుపల్లవి.

మడుగులో దీపము మరి వెలుగుచున్నది - మగువలారా ॥

చరణములు.

ఎడమ కుడుల నడుమ వెలుగుచు నున్నాడు వెలదులా రా - ముడిబొమలసందున మెరియుచునున్నాడుముదితలా రా ॥నడిమి॥ ఒడయనిముఖమందుపొడమినవాడమ్మ వనిత లారా - పుడమిలోపలయాపుణ్యునిగానరె పూబోణులా రా ॥నడిమికం॥ నీళ్లకుండల నడుమ నిక్షేపమున్నది - నన బోణులారా - నీళ్లలోమునిగి తనవ్రేళ్లుయెంచిన లేదు వెల దులారా ॥నడిమికం॥ వేళ్లుపారి లోకమంత నిండి నాడు అలివేణులారా - గోళ్లుపెంచుకయెంతో గొణగినను లేదు కొమ్మలారా ॥నడిమికం॥ జంట నాగస్వరము లంటుక యుఉ న్నాడు జాణలారా - వాడంటితామర నీరంటనట్టున్నాడు అతివలారా ॥నడిమికం॥ మింటినడుమ మిథునశేషమై యు

న్నాదు బోటులారా - కంటిలోనము క్తికళలంటి పెనగు నె కాంతలారా ॥నడిమికం॥ తన్నుతా దెలిసిన ధన్యులకీపందు తరుణులారా- కన్నచోట నెఉన్నదికనియనుభవించరె కాంతలారా ॥నడిమికం॥ కంది మల్లయపల్లె మందిరమున నుంది కాంతలారా-ఇందుధరగోవిందబ్రహ్మమై లలనలారా ॥నడిమి॥ అందముగాగురు-ఈశ్వరమ్మపాదమతివలాగా-చెందిన వారికి చేదొరకు యీపందు చెలియలారా ॥నడిమికం॥

(౯.)--రాగము ధన్యాసి - ఆదితాళము.

ప ల్ల వి.

యజ్ఞముచేసె సుజ్ఞానులకు-వేదోక్తపువిధి తెలియరయా ।

అ ను ప ల్ల వి.

ఆగమసారము లనేక శబ్దము లన్నియు మునుతా నెరుగవలెగా ॥యజ్ఞము॥

చ ర ణ ము లు.

అగ్రజన్మమైనందుకు తనలో అగ్ని లేపి కూర్చుండ వలెగా- ముగ్గురికిహితవుగ మూలజన్మములు ఫాలమందుశోధింపవలెగా ॥యజ్ఞము॥ ఊదిఊదిపాయ్యూదేటప్పుడు వూపిరిసమరసమెరుగవలెగా-సారంబగుసంసారసాధకులై చవిలోచవిగని తిరుగవలెగా ॥యజ్ఞము॥ కామక్రోధమను పశువునుబట్టి కర్మద్వారమున కట్టవలెగా - కాకోజ్వాలలవాలలాడుచును యాలలుబాడుచునుండవలెగా ॥యజ్ఞము॥ మనోబుద్ధిచిత్తాహంకారంబున మరిగినకండలు తరుగవలెగా-సుజ్ఞానస్రుక్కుగా సుడిబడికన్నుల చూపునమంటలు వ్రేల్చవలెగా ॥యజ్ఞము॥ మగ్నత్వంబున అగ్నిలో వ్రేల్చ మనసు

క్రొవ్వుఘోరదీయవలెన్-సుజ్ఞానంబను సుబ్రాహ్మణులంద రుసుషుమ్నమందుసురతాగవలెన్ ॥యజ్ఞ॥ సత్తుచిత్తు ఆనం దంబని యేచవిలో చవిగని తిరుగవలెన్-జాతినీతులు జన్మ మరణాదులబూతిభూషితొక్కొట్టవలెన్ ॥యజ్ఞ॥ అండపిం డబ్రహ్మాండంబులు మూడుకుండలియని తానెరుగవలెన్ - అంబరవీధిన రంభయూర్వశి దారిపీరగురుజేరవలెన్ ॥య॥

(౧౦.)—రాగము ఆనందభైరవి - చాపుతాళము.

పల్లవి.

పాదసేవకుడపాదరక్షకుడగురుపాదరేణువకుఅర్హుఁడను ।

అనుపల్లవి.

విన్నమాత్రమున జెప్పవచ్చితి నన్నలార మీరు దెలి యరయా ॥పాదసే॥

చరణములు.

ఆగమతంబిది యోగ మతంబిది భోగ మతంబిది యో గమయా - ఈవరాదుసంసారభారములు యిరవుగానుపర మెదుకరయా ॥పాద॥ తెలివిలోపల తెలివై యున్నది దేవ బ్రాహ్మణులై తెలియరయా - మీరు వేదబ్రాహ్మణులై తెలియరయా - అలయుచుసాలయుచు కామయోగులైరం భకళలపై చిక్కిరయా ॥పాద॥ సప్తకోటి మహామంత్రముల కుసారము-సారములో చవిచూడరయా-సారము దెలిసిన వారేబ్రహ్మస్థానమందునిలిచియుందురయా॥పాదసేవ॥ఉప శ్రుతివాక్యములుండ జూచుకొని జపమంత్రము మీరుసలు పరయా - జాతినీతులు జన్మమరణాదులు పూచిపూచి జొక్కొ

ట్టరయా ॥పాదసేవ॥ వీరవాక్యమిది దార బోసితే యింద దుకొందరికందదయా - సంధితెలియ నీవందమానవులై బా టిగాక్తిలైచిక్కిరయా ॥పాదసేవకుడ పాదరక్షకుడ॥

(౧౧.)—హిందూస్థాని రాగము - చాపు తాళము.

పల్లవి.

కనుమదగ్గిర పోయి - కదలకే మనసా ।

అను పల్లవి.

కనుమ దాటిపోతె కలుగునె సేవా ॥కనుమ॥

చరణములు.

చెడుగుణంబుల జిక్కిచెడిపోకెమనసా - చేరిసద్గురుని సేవించవే మనసా ॥కనుమ॥ ఆలుబిడ్డలనమ్మి అల్లాడకె మనసా - ఆనంద యింటిలో ఆట్లాడవే మనసా ॥కనుమ॥ సంతకూటమిదిసత మెంచకె మనసా-సాగిపొయ్యేదారిసాధించవెమనసా ॥కనుమ॥ నీవు నేను అని నిక్కకె మనసా - నీలలోయద మధ్య నిలువవె మనసా ॥కనుమ॥ మూన్నాళ్ల బ్రతుకిది మురియకె మనసా-ముక్తికాంతనంటి ముద్దాడవె మనసా ॥కనుమ॥ మంటికుండ యిది మతిచెడకె మనసా - మహానీయజ్యోతినిమరువకెమనసా ॥కనుమ॥ ఎప్పుడో యే వేళో మెఱుగవెమనసా - ఎఱుకలోని మెఱుక ఎఱుగవెమనసా ॥కనుమ॥ వీరయ్యదాసుని వాక్కువినవె ఓమనసా- వివర మెఱిగి నీవు వింతగనుమనసా ॥కనుమ॥

(౧౨.)—రాగము ఎరుకులకాంభోజి - అటతాళము.

పల్లవి.

దరిచేర్చు కడతేర్చు దాతవైతివి మాకుభీతులేటికి-ఓరామా।

అ ను ప ల్ల వి.

పరబ్రహ్మనిర్మాణమె మాపూరు ॥ ఏపూరయ్యా ॥

చ ర ణ ము లు.

కందిమల్లయపల్లె మాపూరు - కాలకర్మాలు బాపును మాపూరు ॥ఏపూరయ్యా॥ కనమలఆకటనుండుమాపూరు - ఇట్లు-కనవచ్చు కనరాదుమాపూరు ॥ఏపూరయ్య॥ ఇంటిలో పలపుట్టమాపూరు - పాము-నంటి తేఫలమిచ్చుమాపూరు॥ ఏపూరయ్య ॥ కర్మజీవులకెల్ల మాపూరు - అంధ కారమై యుండునుమాపూరు ॥ ఏపూరయ్య ॥ కర్మము తెగి తేను మాపూరు - పంతువెన్నెలైయుంతును మాపూరు॥ ఏపూరయ్య॥ రోగాలులేవయ్య మాపూరు - నిత్యభోగాలుగలిగుండు మాపూరు ॥ఏపూరయ్య ॥ జుంటితేనియపల్లె మాపూరు - బహువింతలుగలిగుండుమాపూరు॥ఏపూరయ్య॥కనికానకున్నదిమాపూరు - ముక్తికారణమైయుండుమాపూరు ॥ ఏపూరయ్య ॥ పాతలనదుమను మాపూరు బట్టబయలైయుండును మాపూరు ॥ ఏపూరయ్య ॥ శృంగారమైయుండుమాపూరు - శ్రీరంగమ్మవసియించుమాపూరు॥ ఏపూరయ్య॥ తల్లిగోవిందమ్మమాపూరు - తండ్రివీరబ్రహ్మం మాపూరు ॥ఏపూరయ్య॥

(౧౫.)—రాగము చేగడ - చాపుతాళము.

ప ల్ల వి.

చెప్పలేదంటనక పొమ్మేరు నరులారగురుని ।

అ ను ప ల్ల వి.

చేరి మొక్కితె బ్రతుకనేర్చేరు ॥ చెప్ప॥

చరణములు.

చెప్పలేదంటనక పోయేరు-తప్పదిదుగో గురునివాక్యము తప్పవోవలపోవువారల చప్పరించిమ్రింగుశక్తులు ॥ చెప్ప॥ మొప్పెతనమున మోసపోయేరు - ఇదిగాక కొందరు గొప్పతనమున గోనుమీరేరు - ఇప్పుడప్పుడనరాదు యెప్పుడోయే వేళనోమరి- గుప్పుగుప్పునిదాటిపోయెదుగుబ్బటతుగులు యేరుపడును ॥చెప్ప॥ తాకుతప్పులుతలచకున్నారు - తార్కాణమైతే యెక్కువతో దెలియనేర్తారు - జోకతోడుత తల్లిపిల్లలు జోడుబాసి - అడవులందు, కాకిశోకము జేసిప్రజలు కాయగసరులునమలిచత్తురు ॥చెప్ప॥ కేకవేసి ప్రాణమిడిచేరు రాకాసిమూకలు కాకబట్టి కలువరించేరు- ఆకాశమువెళ్లినాను- ఆరుమతములుయెక్కటాను- లోకమందునజనులు- అందరునీరు-అగ్నిలోమణిగిపోదురు ॥చె॥ అగలువిడిచి పొగలు దాటేరు - ఇదిగాక పట్టపగలుచుక్కలుచూచిభ్రమసేరు - భుగులుభుగులుధ్వనులుమింటను పుట్టియేగినపిమ్మటను - దిగులుపడుచుప్రజలుచాల దిక్కులేని పక్షులౌదురు ॥చెప్ప॥ పాతకులు పడటగలిసేరు - పుణ్యాత్ములైన - సాధకులు సంతసించేరు - భూమిమీద ఘూము ధాములు పుట్టరేగిన పిమ్మటను - రామ రామ యునని వారలు రాలిపోదురు తెలుసు కొండి ॥ చెప్ప ॥ యేమొయేమో యెరుగకున్నారు - యెందెందు జూచిన యుమునిపురికేనడువ మందూరు - భూతలమునయిట్టి వింతలు పుట్టియణగినపిమ్మటాను - నీతికృతయుగధర్మ మప్పుడు ని

మా నిలకడమీద తెలుసును ॥చెప్పు॥ ముందు వెనుకను గానకున్నారు - మూర్ఖులైభువిలో ముందుగతియు రెఱుగకున్నారు - కండువతో చిన్నపెద్దల కన్నుగానక గర్వములచే - మందెమేళము లాడెవారిని బందు బందుగగోతురక్కడ ॥ చెప్పు ॥ కీడు నైనను కూడదందురు - ఒనకూడినప్పుడు - యేడజూచిన పాడుకొందురు - వేడుకతో పోతులూరివీరభోగవసంతరాయులు - యేడుదీవులు యేకచక్రముయేలును బ్రంహ్మాండమంతయు ॥ చెప్పలేదంటనక॥

(౧౬.)—రాగము కల్యాణి - అటతాళము.

పల్లవి.

నేజూచినానే బ్రహ్మమునాలో నేజూచినానే ॥

అనుపల్లవి.

నేజూచినానన్ను నెలతరొతారక । రాజయోగులుచూచే రమ్యమైనచూపు ॥నేజూచి॥

చరణములు.

కన్నులనడుమను సన్నబిలంబులో - ఉన్నతమైనట్టి పున్నమచంద్రుని ॥ నేజూచి ॥ చూపులలోపల పాపలనడుమను - వ్యాపించి వెలిగేటి - ఆపరం జ్యోతిని ॥ నేజూచి॥ ఫాలభాగము నందు నీలజ్యోతుల నందు - వాలలాడుచునున్న పరలింగ మూర్తిని ॥నేజూచి॥ చక్షురాగ్రమందు - అతుయవీధిలో - నిక్షేపముగ వెలిగె సాక్షీభూతమునాలో॥ నేజూచి॥ చందమామనడుమ కుందనాకృతియేమొ - ఆనందముగ వెలిగె - హరిపోతులూరివీరగురుని ॥నేజూచి॥

(౧౭.)—రాగము చక్రవాకము - ఏకతాళము.

పల్లవి.

ఈజన్మమిక దుర్లభమురా - ఓరి

అనుపల్లవి.

సాజన్మసాకార సద్గురునిగనరా ॥ఈ॥

చరణములు.

పంచాక్షరీమంత్రంబుపఠనచేయరన్న - పఠనజేసితెయ ముడుపారిపోనన్న - పారిపోతె-అంబఫలమిచ్చునన్న ఫల మునందినవాడు పరమగురుడన్న ॥ ఈ ॥ మూడారువాకిళ్లు మూయవలెనన్న - ముక్తివాకిటనిలచితలుపు తీయుమన్న తలుపుతీసితె - అంబతేజమిచ్చున్న - తేజమందినవాడు తా గురుడోయన్న ॥ఈ॥ ఆరునదులమీాద- అంబవుందన్న-అం బలోదుర్గాంబ-ఆట్లాడునన్న - ఆట్లాటలోమంచి అర్ధముం దన్న - అర్ధమెఱిగినవాడు హరిగురుడన్న ॥ఈ॥ నాసికము లోదృష్టి నడిపించుమన్న - నడిపించిమఱినీవు నమ్మియుండు మన్న - నమ్మినవరత్నముల పీఠమెక్కరోరన్న - పీఠమె క్కితె - అంబపిలుచునోయన్న - పిలిచినంతటనీవు నిలుచుం డుమన్న - నిలిచినంతటివాడు నిజగురుడన్న ॥ఈ॥ జంటలోవు లురెండు-అంటివుందన్న -అంటివుంచి మేనుమరచి యట్లైనిలు వన్న - మేనుమరచిఘంట నాదమినుమన్న - నాదమినిపోతు లూరిని నమ్మియుండన్న ॥ఈజన్మమిక దుర్లభమురా॥

(౧౮.)—రాగము తోడి - ఆదితాళము.

పల్లవి.

పదిదాకులము - ఓరినాధుకులంబని నడువరజాణా ॥ప॥

అ ను ప ల్ల వి.

పదిరాకులము తెలియక తిరిగేవు - నాదు
కులంబనినడువరజాణా ॥పదిరా॥

చ ర ణ ము లు.

నాదుబిందుసందునటియించురాకులము - భేదములెం
చిబ్రాంతిభ్రమయనేలా - నాదుపుట్టినతావునాణ్యము తెలిసి
తే నాదమందుకులము నంటియున్నదిజాణా ॥ పదిరాకు ॥
స్త్రీపురుషులనే కులము సృష్టిలోపల రెండురూపులైయు
న్నవిరూఢిగాను - ఆపరబ్రహ్మము-ఆదివిష్ణువుశివుడు స్త్రీ
పురుషులైనారు సృష్టిలోపలజాణా ॥పదిరాకులము॥ ఆది
యైనకులముపాదు తెలియలేక వాదములాడేరువరుసతప్పి -
మాధవ నామము మర్మము దెలియక నాదమే కులమని న
మ్మరాజాణా॥పదిరా॥ సారమైనకులము-ఓంకారమై యుండు
వీరగోవిందునికరుణతోను - కారణగురుదేవియీశ్వరికృ
పచేత - సారమైనకులము సాధించితిమిజాణా ॥పదిరా॥

(౧౯.)—రాగము ఆనందభైరవి - చాపుతాళము.

ప ల్ల వి.

అందమైనపువ్వులుగోతామ - ఆత్మారామునిపూజచేతామా

అ ను ప ల్ల వి.

కందర్పజనకుని యిందిరశ్రీదేవి - బిందుపీఠము
నందుపొందికైయున్నది॥అందమైనపువ్వులు॥

చ ర ణ ము లు.

భావాభావమునందు బూత్తాము - భక్తజనుల సంతోష

ముచేతాము - భావమందుగురునిజలు తామభక్తితో - హ
రిపూజజేతాము ॥అంద॥ శ్రీగురుడితడనిగొలుతాము - మ
నచిత్తమందు పూజచేతాము - ఓమహినందన నీమహిమ
దెలిసెను - సామజవరదుని సతికి పూజలుమనము ॥అంద॥
కమ్మని మధురము గ్రోలుచు - మనము నెమ్మతిగాపూలుగో
యుచు - నెమ్మతిభావములిమ్మనిమదిలోన - సమ్మతిగాపూ
జనేర్పుతోనుమనము ॥ అంద ॥ అంగములోపల జూతా
మూ - భుజంగభూషణుని సేవచేతామూ - అంగము లో
పలలింగముగనుగొని - అంగసంయోగము శృంగారముగా
మనము ॥అంద॥ మూడారువాకిళ్లు మూతామూ - మోక్ష
ద్వారపు తలుపు దీతామూ - వేడుకతో పోతులూరునివా
సుని - ఇడాపింగళ నడుమవీరగోవిందుని ॥అంద॥ పట్టితి
మమ్మమీపాదము - బట్టబయలైనబ్రహ్మపూజచేతాము -
ఘట్టిగ శ్రీపోతులూరియీశ్వరిదేవినన్ను - చేపట్టిరక్షించు
పరమపదరాణీ ॥అందమైనపువ్వులుగోతామూ -ఆత్మా॥

(౨౦.)—రాగము ఖ్యాగ్ - రూపకతాళము.

పల్లవి.

ఎంతలెక్కతిరిగిననేమి లేదురా ॥

అనుపల్లవి.

చింతజేసిచూడకున్న వింతలేదురా ॥ఎంత॥

చరణములు.

ముక్కుదిక్కుమొక్కుబెట్టినిక్కిచూడరా - ఆ -దిక్కు
మూలమేమొ గాని విష్ణుమాయరా ॥ఎంత॥ ముసుకులోని

మనసుకువేసిపొసగిచూడరా - ఆమనసుకులోనెమనసుకుదీసి ముక్తిచూడరా ॥ఎంత॥ ఆకసమునగాలివి - రె నదిగోచూడరా - ఆ - గాలిమూలమేమోగానిమూలచూడరా ॥ఎంత॥ మూలమూలలుశోధించిముక్తిచూడరా - ఆ - మూలవున్న జ్యోతిని ముట్టించిచూడరా ॥ఎంత॥ చల్లగాలివిసరితెమొల్లలాయెరా- ఆమొల్లలకాశించిన వాసనకొల్లలాయెరా ॥ ఎంత॥ ఎఱుపు నలుపు తెలుపులవియేమోచూడరా - పచ్చపసుపంటినపద్మమాయెరా ॥ఎంత॥ సత్తుచిత్తుయొక్కటైతె శివునివేమరా-ఆ-సత్తుపోతులూరిబ్రహ్మస్వామిపేరురా॥ఎ॥

(౨౧.)—రాగము ఎకులకుకాంభోజి - ఆదితాళము.

పల్లవి.

అహో బ్రంహ్మాండమైనది ఆదిమంత్రము॥

అనుపల్లవి.

మనబ్రహ్మంగారుచెప్పినది పెద్దమంత్రము॥అహో॥

చరణములు.

ఆక్కమక్కలేనిపక్షి రేయింబగలుతపస్సుచేసి-ఒక్కచెఱువు చేపలన్నియొకటేమ్రింగేను ॥అహో॥ ఇంటివెనుకతుట్టెపురుగు యింటిలోనందరినిమ్రింగె - చూడవచ్చిన జనులనెల్లచూచేమ్రింగెను ॥ అహో ॥ కాళ్లుచేతులులేనివాడు కడవముంతచేతబట్టి - నింటుబావినీళ్లన్నియొకడేముంచేను॥ ఆహో॥ పటిమీదస్వాతికొంగవేటలాడుచునురాగ- చాటునున్నమీనుపిల్ల- అట్టేమ్రింగేను ॥అహో॥ చెప్పినవాడువీరదాసుచోద్యముగాను-ఆత్మతత్వము - గొప్పవారుదీనిభావమువిప్పి చెప్పి తేనుచాలు ॥అహో॥బ్రహ్మాండమైనది॥

(౨౨.)—రాగము నాదనామక్రియ - ఆదితాళము.

పల్లవి.

చెడుగుడాడెనే బ్రహ్మాంబలిగుడాడెనే॥

అనుపల్లవి.

చెడుగుడుగుడుయని సుష్మ్నానాదము కలసి
బిందుకళలను గూడుక ॥చెడు॥

చరణములు.

ముప్పదిరెండక్షరములలోమేలైన నొకయక్షరంబుతో
కై గుబికైగుబికైగుబికూయుచు - నాలుగుముఖముల న
లుగురితరిమిపదిదిక్కులకుపరుగెత్తించి- చెట్టుకొట్టగా పా
లుకారగా ॥చెడు॥ చండతేజమైనిండుపౌర్ణమిపండువెన్నె
లైప్రభలికాయగా - ఆకటముగుకుయికూకటనలుగురు-వడు
మనుకపినువృద్ధికడుసొంపుతోనిలిచి- సోహంసోహంసో
హంబనిచెంగటబలుకుచు ॥చెడుగు॥ ఆర్గురుచెల్లిరి ఆటగెలి
చెను- అయ్యబ్జూచెను ఆనందించెను - వింతదెలిసినవీరపో
తులూరు ॥చెడుగుడాడెనెబ్రహ్మాంబలిగుడాడెనె॥

(౨౩.)—రాగము ఆనందభైరవి - ఆదితాళము.

పల్లవి.

ఎక్కడివింతేన్రాశేమ్మా యెక్కడివింతే॥

అనుపల్లవి.

ఎక్కడివింతేవీరగురుడు వెతకిపట్టినన్నుదెచ్చి - మతము
లమంత్రార్థమెల్ల హితవుజేసిధారబోసె ॥ఎక్క॥

చరణములు.

పుట్టుగిట్టుకుండమేన భూతిబూసియూతీరున - పట్టులేని

సంసార భ్రాంతులన్ని విడువమనె ॥ఎక్క॥ కామక్రోధ లోభమోహ గర్వములను కడకుజిమ్మి - కారణమైనబీజ ములో కన్నుదెరచి చూడుమనె ॥ఎక్క॥ ఎక్కడివింతె వీరగురుడు వెతకిపట్టి నన్నుదెచ్చి - ముక్కుడెక్కుమెక్కు బెట్టి నిక్కిచూడుమనెనమ్మా ॥ఎక్క॥ కుండలనగానాద మనగా అఖండమైన జ్యోతిజూపి - రెండుయిండ్ల నడుమ అజపకుండలి రేచించుమనె ॥ఎక్క॥ చర్మధర్మ మిథునమ నగా శేషికినే శేషినగ - వాసియైనవీరగురుడు దాసిగా నుదమేలెనమ్మా ॥ఎక్కడివింతేవ్వాశమ్మా॥

(౨౪)—రాగం బ్యాగ్ - ఆదితాళము.

పల్లవి.

పోతుందన్నా - చెప్పకతేచిపోతుందన్నా॥

అనుపల్లవి.

పోతుందియీజీవి - బొందివిడిచిపెట్టి - ఖ్యాతి
గాను - ఆపో - జ్యోతిమలిపిజీవి ॥పో॥

చరణములు.

కోదండగురుజగ - దండబిరుదుప్రాని ఖండముడిగిబ్ర హ్మాండమునిండగ ॥పోతు॥ కోపతాపములను - మేపునూ న్నికను పాపలనడుమను - చూపునిలిపిజీవి ॥పోతు॥ ఆరుచ క్రముల - వారిసరోరుహ - జేరియోగసమాధి - జెంది జీవి ॥పోతు॥ అరమరలేకతా - మర్పణమును జేసి - శరణ ని శ్రీవీర - గురునికలియజీవి ॥పోతు॥

(౨౫.)—రాగము ముఖారి - చాపుతాళము.

పలవి.

అనుపల్లవి.

సద్గురునిఘుటకురమ్మనే - గురునిరమ్మనే ॥

చరణములు.

రమ్మనే మనవీరగురుని - ఇమ్మనే యుపదేశములు - కమ్మకొనికనుబొమలనడుమను - బొమ్మలాటాడించెగురుని॥ రమ్మనే॥ నాదుబిందుకళల చేత నాడుచుండ గాను నేను కూడికుండలి - నట్టనడుమ సూక్ష్మసుందరమైనగురుని॥రమ్మనే॥ ఆరుమతములనాగ్రహించి - ఆరుమూటిని త్రుంచివేసి ఆరుచక్రములకుపైన - ఆత్మరూపుడైనగురుని ॥రమ్మనే॥ వేడుకతో శివపోతులూరి - వీరభోగవసంతరాయలు యేడుదీవులుయేకరాజ్యముయేలుచుండే వీరగురుని ॥రమ్మనే॥

—(సిద్దప్పగారి కీర్తనలు.)—

(౨౮.)—రాగము మోహనం - ఆదితాళము.

పల్లవి.

జలజాక్షిరమ్మనె నే॥

అనుపల్లవి.

సద్గురుడు - ప్రసాదముకొమ్మనె నే॥

చరణములు.

కలికిరో యేమనుచు జెప్పుదు - కంటిలోపరి ముంటితుదవలె - వెలుగుసూక్ష్మపు జ్యోతిలోపల - విశ్వరూపములెల్లజూపుచు ॥జలజాక్షి॥ ఆరువన్నెలు దెల్పెనే - నేత్రముల సదా నందగతినిల్పెనే - చారుతరముగ సాంఖ్యయోగము సరణినాకెఱిగించి ముప్పది- యారుతత్వంబులను గూడిన - యాత్మగనుమని బోధజేయుచు ॥జలజాక్షి॥ భవ

ములుదెగటార్చెనే తారకయోగ - భావమునను గూర్చెనే పవన ధారణలక్ష్యముద్రా భ్యాసములు విడిపించి నిత్యము - భువనములు చూచేటి యెఱుకను బొందుమని యుపదేశమొసగుచు ॥జలజాక్షి॥ భూతజాలము ద్రుంచెనే - దుర్గుణముల మూలము పెకలించెనే- నాతిరో యాకర్ణింపవేయమ నస్థ్య యోగము నిద్రకై వడి - యేతలంపులు లేని జీవేశ్వరైక్యంబును చుదయతో ॥జలజాక్షి॥ భయమావదలమనెనే- రేబగలు విడుముపొందమనెనే - బయలు నిర్భయులైన శంభుని - పట్టిజాగ్రస్వప్న సుషుప్తుల - క్రియల జెందక తుర్యపదమున కేళిసలుపుచు వెలుగుమనుచును ॥జలజాక్షి॥ అంగము కాదననే భామరో బ్రహ్మ లింగము నీవనెనే - సంగతంబుగ సిద్ధయోగీశ్వరుని వాక్యము నమ్మమనుచును - నిస్సంగివై సుఖమొందుమని సంసారపాశము వీడఁ జేయుచు ॥జలజాక్షి॥

(౨౭.)—రాగము ఆనందభైరవి - ఆదితాళము.

పల్లవి.

చందమామ - చందమామ - చందమామ॥

అనుపల్లవి.

ఈసంధి తెలిపేజ్ఞానులెవరే - చందమామా॥

చరణములు.

కాయమనే పుట్టిలోను చందమామా - పాము - మాయగానె మెలగుచుండు చందమామ ॥చందమామ॥ పవనకుంభకంబుతోను చందమామ - పాము బ్రహ్మరి తిరిగియుండునయ్య చందమామ ॥చందమామ॥ జంటనాగస్వరములూది చందమామ పామును - అంటివానిలేపవలెను ॥చందమామ॥

శోకద్రోక్కితే నేపామ చందమామ - బళ్ళోక్కపముతో లే చునయ్యా చందమామ ॥చందమామ॥ రాకపోకరయేకమై తే చందమామ - పాము - లోకాలోకమేలునయ్య చంద మామ ॥చందమామ॥ తొమ్మిదివాకిళ్లమూసి చందమామా- పామును - నెమ్మదిగాపట్టవలెను చందమామ ॥చందమా॥ భక్తియనేకట్టుగట్టి చందమామా - పామును - యుక్తిచే సిపట్టవలెను చందమామ ॥చందమామ॥ దేహిదేహములసం దు చందమామ - పాము - తెలియకుండా చుట్టుకున్నది॥ చందమామ॥ అజపమంత్రధ్యానముచేత చందమామ - పా ము - అఖండకళలతో వెలుగుచుండు ॥చందమామ॥ పాము నుబట్టె జోగియెవరె చందమామ - ఓహో అతనిపేరే సిద్ధగురుడు చందమామ ॥చందమామా॥

(౨౮.)—రాగం నాదనామక్రియ - అటతాళము.

పల్లవి.

తియ్యని మామిడిపండు - పండు।

అనుపల్లవి.

తినబోతే దొరకదుతివులుమెండూ ॥తియ్యని॥

చరణములు.

పండుకు వృక్షము - ప్రజలెవ్వరెఱుగరు - పరమాత్మ దనేయాకు పైనుండురా - పండుమిఱుర్వై నాల్గు పర్వము లైయుండు - పరమగురు ధ్యాన పరుల కేపండు ॥తియ్యని॥ విత్తులేనిపండు విశ్వములోనుండు - సత్యముయామాట ని త్యముయా - హా గతల్లికి ఆబిడ్డఘగడైతే సత్యము యా మాట నిత్యముగనుడీ ॥తియ్య॥ కోయలుకోవ పవులును

గూడిపిట్ట వీగుచునుండు మణిమంత్ర మనియేటి మహిమ తోడ- అల్లునికొడుకాయెతండ్రి పెనిమిటాయె-అమ్మకూతురు చెల్లె అనుభవమైయుండు ॥తియ్య॥ ఆకులుపువ్వులు ఆనందముగపిందె లోకములో కాయకాచియుండు - ఈ కాయములో కాయపాకము తెలిసితె - కళలు చదివితేక లమౌగుపండు ॥తియ్య॥ ఒరులకు యీపండు యొకదిను సుగానుండు - నరులాకుయీపండు నమ్మకుండు - ధరలో నయీపండు దాసులకైయుండు పరులకుయీపండుపంపు గాకుండు ॥తియ్య॥ జనులులోకభేదమున చపలమైపొయ్యే రు - జననమరణములేని జాతిపండు - వాలాయముగపం డు-ఓంకారమైయుండు - మాతల్లిమహామ్మాయి మర్మమే పండు ॥తియ్య॥ ఆలుమాగడురెండు ఆదిలేనినాడు కొడు కుమాతురు గన్నకొడుకేడిరా - అల్లుని తల్లియు హరిహ రాదులకంటె- ముల్లోకములతోడ ముగ్గురుని మ్రింగె॥ తి య్య॥ రేయిపగలులేకరవిచంద్రులునులేక - పంచభూతము లులేక ప్రతిభూతమై - పదునాల్గులోకములుయేలుచున్న- సిద్ధగురునియొద్దనేయుండు ॥తియ్యని॥

(౨౯.)—రాగము మోహన - ఆటతాళము.

పల్లవి.

ఏలయీదేహాము పసికిరానిదెందుకీమోహాము ॥

అనుపల్లవి.

జాలమనెసంసార బంధములోనజిక్కి మూలమెఱుగని ॥

చరణములు.

పంచేంద్రియములను [illegible]

చంచలము ఛేదించితనలోనుంచి ప్రకృతి అంచితముగ మం
చివాడై గురునిపంచను - పొంచికాచియుండ నేరని ॥పల॥
వాడలోపలను యేడింటినిజోడుగూడుకొని - ఆరుగూడుక
మూడుదెలసి - జోడుగూడియేకముగను - కాటుకపత్తుల
రెంటికదియబట్టి క్రమము తెలియని ॥ పల ॥ అష్టమదంబు
లనుమెల్లనెప్పుడు నిష్ఠదెలియకను- కష్టపడకను యిష్టమెఱిగి
తె కష్టలన్నియునష్టమగును - దృష్టిలోపలదివ్యనాత్మను ని
ష్ఠతో జూడంగనేరని ॥పల॥ మూటబెనగుచును ముమ్మూల
ము చోటుగానకను - మూడుమూడుఆరుగడచి ముక్తిస
తినిఅండజేరి - మోడివేసినకోడెపామును వేడుకతో నాడిం
పనేరని ॥ పల ॥ జ్ఞానమెఱుగకను మానాభిమానములోన
బెనగుచును - కానరానికోనజొచ్చిసోనగూడిమేనుమఱచి
తానుతానై సిద్ధగురుని తలంచితన్మయమంద నేరని ॥పల॥

30.—రాగము కాపి - చాపుతాళము.

పల్లవి.

కులమెంచగానేల గుణమెకారణము ॥

అనుపల్లవి.

కులబిందుకులమాయ కుల మెక్కువేది ॥కుల॥

చరణములు.

యోనిలింగము రెండుయేకమైతెలచగా-యోనిలోపిం
డమై వెడలినపుడే - యోనిప్రజాపతుల నెనసి పుట్టినకుల
ము - ఘనమైనకులమేది కానికులమేది ॥కుల॥ శుక్లశో
ణితము చేలిప్తమైనాకులము - శక్తిసహితమైన శ్వేతకులము
[illegible]

జనులు మెచ్చవే కాదా ॥కుల॥ చక్కగా భ్రూమధ్య సరణిగనుగొనలేక - మెచ్చవని జెప్పుటది యేమికులము - ముక్కుతుదజూచిన మునులంతఋషులైరి - నిక్కళంబెరిగితేమెచ్చవే కాదా ॥కుల॥ చావుపుట్టుక రెండు సమమని తెలియకను - కావుకొని యీవణత్రయబద్ధులైరి - పగలు రాత్రులయందు - ప్రణవమేమారకను శివయోగమెరిగితే సిద్ధుడే కాదా ॥కుల॥ కశ్యపభరద్వాజగౌతమగార్గేయ శుకశౌనకాదిమునిసుతులెవ్వరో - వ్యాసవాల్మీకాదివశిష్ఠుమొదలుగ-వాసిగాసిద్ధగురుడీశుడే కాదా ॥ కులమెంచగా ॥

౩౧.—రాగము నాటనామక్రియ - చాపుతాళము.

పల్లవి.

మనసుమనమున బెనగి మనసు నేకము జేసి -
మనసు మర్మముగన్న దెటులకా ॥

అనుపల్లవి.

కనుచూపులకు నడుమ ఘననాసికము గాలి
కదసి రెండొకటైన దెటులకా॥

చరణములు.

అక్షరంబులకాది అక్షరము తానెరిసి అక్షరముపఠియించు టెటులకా - అక్షరంబను ప్రణవమాలించివీనులను అనుదినమువినుటయే యెటులకా ॥మనసు॥ చీమయొక్కటికోటి సింహముల దిగమ్రింగి శిఖరమందుండుటే యెటులకా- హేమవర్ణపుదోమ మొనిమిదియేనుగుల వేగమున మ్రింగుటే యెటులకా ॥మనసు॥ వర్ణములనారింటిపైపు దెలసితనలోను

నిర్గుణంబైయున్న దెఱుకా - దుర్గుణంబులమూటి తోలఁగ ద్రోసి తనలో భర్గుడై ప్రభగన్న దెఱుకా ॥మనసు॥ కప్పయొక్కటి నైదుపాములను దిగమ్రింగి కాలుదువ్వుచునున్న దెఱుకా - గొప్ప మొసలిని చేపచప్పరించుక మ్రింగిచొప్పణగియున్నదే యెఱుకా ॥మనసు॥ షట్చక్రములుగడచి నడిమివాకిలితెరచి నాగేంద్రు లేపినదె యెఱుకా - ఇడపింగళలుగడచి యీజీవహంసతో కూడికుంభకమైనదెఱుకా ॥మనసు॥ మేఘపఙ్క్తులుతళుకు మెలైనరఘుడివానయెడతెగకకురిసినదెయెఱుకా - అరుదైనమాధుర్యమనుభవించుటసుఖము - అన్నిటినిమఱచినదెయెఱుకా ॥మనసు॥ గంగయమునల నడుమ ఘనమైనమేడలో - అంగనతోగూడినదె యెఱుకా - రంగైనరవికోటికాంతులకుకాంతియైన - ఘనసిద్ధ గురుజేరు టెఱుకా ॥మనసు మనసునచెనగి॥

౩౨.—రాగంధన్యాసి - ఆదితాళము.

పల్లవి.

మగ్గంబెట్టి నేసేటందుకు - మోక్షంబిదుగో వినరయ్యా॥

అనుపల్లవి.

భర్గోదేవస్యాయని మగ్గం-పదిలపఱచి తానేయవలెఁ ॥మ॥

చరణములు.

ఆదికమలమున గణపతినెప్పుడు అర్చన పూజలునేయవలెఁ - పదిలపఱచితా బహువిషయంబులు బంధించి ఆనువెట్టవలెఁ - వాగ్ధికతో విషయంబులనే నూలు చెదరక అమునపోయవలెఁ ॥ మగ్గం॥ కామక్రోధలోభ మో-

పాదులను కదలకుండకట్లుకట్టవలెరా - నీమముదప్పక నీతి
మార్గమున నెమ్మతిగాపదుగెత్తవలెరా - మమతలుబాసిమా
యనురోసి మార్గమనేపడుగుచేయవలెరా - యేమారకను
యిరువైపైయెదిట మెంచిపడుగేరి మర్దించవలెరా ॥మర్గం॥
పూనిగురువాక్యమను కుంచదీసుకొని పానుపుతో పదుగు
సేయవలెరా - అనకలష్టమదంబులనెప్పుడు అంటకుండ
అంటెత్తవలెరా - యెనసినపంచభూతముల పట్టియెనసిప
డుగుయేంటవలెరా - పనిబూనిగురుదృష్టిపదిలపరచి లెస్స
భావంబనె అచ్చుతుకవలెరా ॥మర్గం॥ అలలుమెల్లలేని ఆత్మ
వీధిలో అల్లువేసిమలబట్టవలెరా - వెలసినభ్రూయుగ మ
ధ్యంబునవదలక మగ్గమునుసాచవలెరా - బలిమిగనాదంబని
మొదుమోకునబంధించినేతజాచవలెరా - తళుకుతళుకునిత్త
ళుకున మెరసెడి తాటించి పలక తాటించవలెరా ॥మర్గం॥
నడినాళంబుననాడికొమ్మునన యమునకండెక్కించవలెరా -
కుడిమెడమలతిరిగేపవనము గురుతుగదెలసినేత నేయవ
లెరా - నిండువేడుకతోపండువెన్నెలలో నిలిచి తమంతట
మెరుగవలెరా - దండిసిద్ధగురుఅండనుజేరి దారియెటిగిదిగ
నేయవలెరా ॥మర్గం॥

—*(జ్ఞానబ్రహ్మానందయోగికారికీర్తన)*—

33.—రాగము నాదనామక్రియ - చాపుతాళము.

పల్లవి.

జ్ఞానబ్రహ్మానందయోగి ॥

అనుపల్లవి.

జన్మకర్మము లెడబాపు - చిన్మయయోగి॥ జ్ఞాన॥

చరణములు.

చిత్తమనేపట్టణమందు - చిన్మయుడనె రాజు రాజ్యముచేయగాను-బుద్ధియనేమంత్రితోను - పురుషార్థమేమనితలపోయగాను ॥జ్ఞాన॥ ఒడలునీళ్లతడపనేమి - ఊపిరి బిగబట్టియుండంగనేమి - జడలుధరింపంగనేమి-మాయాజాలముజేసితెజన్మపావనమా ॥జ్ఞాన॥ బూడిదెబూసితెనేమి-వూర్ధ్వపుండ్రముబెట్టినపురుషార్థమేమి - మూడుగుణంబులుకామి-తాముక్తుడుగాకున్న మునిసిద్ధుడౌనా ॥జ్ఞాన॥ ఆరుగురునిపట్టవలెరా -పది-యారుగురినిబట్టిబంధించవలెరా - వేరొక్కటినితెలియవలెరా - తా-వెలుగైనతెరచాటు తానిల్వవలెరా ॥జ్ఞాన॥ తొమ్మిదితూటులబాన- అది-కల్మషములకెల్లదాపైనగూన - నమ్మరాదురగురుడాన - యిది-నాశనమువెందునునానావిధాలా ॥ జ్ఞాన॥ తొమ్మిదితూటులుమూసి వొంగలుండేటిచోటెల్ల శోధించితెలిసి - తూమ్మిదనాదములెంచి - తాను - తుల్యమైనస్వానుభవమొందవలెరా॥జ్ఞాన॥ సతిపతులిద్దరుగూడి చాల-రతిసేయగశుక్లశోణితములుగూడి- సుతుడాయెగర్భమువీడి-దాన-సుఖమేమిలేదురాపరికించిచూడ॥జ్ఞాన॥తల్లిదండ్రులుఅన్నలున్న-మరితమ్ములుబావలుతగచుట్టుకొన్న-ఎల్లబంధులుగూడియున్న తానుతల్లిపొయ్యేవేళతనకెవ్వరన్నా ॥జ్ఞాన॥ పరబ్రహ్మమేసత్యమూరా-పరమానందరసమేపానముజేయవలెరా - గురుపాదమేశేరవలెరా-దృఢమైనతత్వముతాదెలియవలెరా॥జ్ఞాన॥

—(వీరలింగగుమ్మలవారి కీర్తన)—

3౪.—రాగము ధన్యాసి - ఆదితాళము.

పల్లవి.

ఎవరని యడిగితే సిగ్గౌతున్నది ॥

అనుపల్లవి.

ఏమని జెప్పేదు వినరయ్యా॥

చరణములు.

నేత్రకారుడై లోకములోకి- మూత్రపుగవినిదాటొస్తినయ్యా ॥ఎవ॥ మొట్టమొదలుపుట్టివచ్చినపూడు - ఉచ్చగుంటలోనునికయ్యా - మొట్టుమైలనే యిరువుజేసుకొని యిష్టముగానేనుంటినయ్యా ॥ఎవ॥ తల్లిదండ్రుల మదమునబుట్టిన త త్తరతనువని తెలియరయ్యా- తానుయొల్లని మేహ్యాములోపల తాపొట్టలో నెపుట్టివస్తినయ్యా ॥ఎ॥ శుక్లరక్తములు చుట్టుకొన్నవి యెవరనియడుగ నేమున్నదయ్యా - చీముపునులునుచ్ఛిష్టపు రోతలో చుట్టుచైక లోనుంటినయ్యా ॥ఎవ॥ బూతుకుపుట్టినపీతిరిబుట్టిని సాతుకాయమేమున్నదయ్యా - పిత్తుతేపుల దొత్తరిబొమ్మలో పెత్తనగాడై యుంటినయ్యా॥ ఎ॥ తొమ్మిదికిటికిల మేడలోపలకర్మరహితమైయుంటినయ్యా- తమ్మివీరలింగంబు సద్గురునినమ్మిసేవచేస్తుంటినయ్యా ॥ఎవర॥

—(పగంటివారి కీర్తనలు)—

3౫.—రాగం శహన - అటతాళము.

పల్లవి.

ఇదిగో గంగాయాత్ర - యింటిలోనుంది ॥

అ ను ప ల్ల వి.

ఒంటి తెలిసినవారి కంటునీయాత్ర॥

చ ర ణ ము లు.

ఎఱుక మఱుపుల రెంటి నేకంబుగా జేసి ఊర్ధ్వస్వరంట నేభువిలోననుండి పంచవింశతినదులు భాగీరథీగంగ పంచకో శములందు విశ్వనాథుడుండగనూ ॥ఇదిగో॥ నేత్రకమలము నందు కాలభైరవిదుర్గికా సీకురు క్షేత్రమేగ యాత్రయాగా దానధర్మముయజ్ఞజప తపస్స్వాధ్యాయక్రతువులనుమించినది కమలమధ్యంబు॥ఇదిగో॥పదునాలుగుభువనములుపారుచుండె డిగంగకుండలీ మధ్యముననిండియుండు- దండిగాతనలోనత థ్యమైయుండగా కొండనీళ్లకు నేల కోరెరునరులు ॥ఇదిగో॥ స్థూలదేహమెకాశి- సూక్ష్మదేహమెమణికర్ణికా కారణాదే హామేకావిశేతీర్థం సుజ్ఞానమనేబాట-సోహంరామేశ్వరంసే తులింగస్నానం - నేయుడభిషేకం ॥ఇదిగో॥ తిరిగిమళ్లని యాత్ర తెలుసుకోనే లేకుతిండిపోతుల కెల్లతీర్థయాత్రలును స్థిరముగా మేగంటిగురుకృపగలిగి తె- దిశలుభువనంబులును తేజరిల్లగనూ ॥ఇదిగో॥

3౬.—రాగము నాదనామక్రియ - అటతాళము.

ప ల్ల వి.

చేతులకందవు రెండు - శివ-నీతులుచెప్పంగవిందురటన్నా !

అ ను ప ల్ల వి.

చేతులకందవు రెండు- శివ - నీతులుచెప్పంగవిందురటన్నా

చ ర ణ ము లు.

ఊరిపడమటనుక్క- పాములేనిపుట్ట పుట్టలోనయూరవి

చ్చికట-ఉట్టిమీాదనొక్కవూసరవెల్లియట- పట్టెడేసివెన్న మెక్కనటన్నా ॥చేతు॥ మొదలులేనిమ్రానుఆకులేనితీగ - తీగతీగకు అయిదుకొమ్మలటా - మొగ్గలేనిపిందె తొడిమ లేనిపండు- నోరులేనిబాలమ్రింగెనటన్నా ॥చేతు॥ గుఱ్ఱము మెనుబోతు కూడిచరించగనెడ్లమీాదనడచునటా - ఇ ట్టిపోతుజింకమట్టి మ్రానుమీాదనములక యాబయల్ మేసు నటన్నా ॥చేతు॥ గుఱుతుగయేగంటి గురుకృపగలిగితే - గుఱుతుగనంజయ్యదెల్పునటశివునిభక్తులైతే - శివునిసన్ని ధికి- జేరుమని శివుడుచెప్పునటన్నా॥ చేతులకందవురెండు॥

3౭.—రాగం కాంభోది - ఏకతాళము.

పల్లవి.

కంటిమయ్యాకైవల్యము - కన్నులయందు।

అనుపల్లవి.

వింటిమయ్యా-ప్రణవనాదముపీనులయందు ॥ కంటి ॥

చరణములు.

చూపులోచూడంగాను చిన్మయ రూపమున్నది - ఆ రూపులోన బ్రహ్మాండమంతవ్యాపించియున్నది - రేపుమాపు లేనివెలుగువెలుగుచున్నది - ఆ- పాపలందెపరమపదము బయలైయున్నది॥ కంటి॥ గుండ్లరెంటినడుమనక్కకూయు చున్నది- ఆ- గుండ్లుత్రిప్పిచూడపరమగోప్యమున్నది-గవిని కొద్దముసలిదియొకతెకావలియున్నది - ఆగవినిగడచినను ముక్తికాంతయున్నది ॥ కంటి ॥ ఆకులేనిమ్రానుమీాదకాకి యున్నది - ఆ - కాకి ముక్కులోన బంగారమున్నది -

బంగరంపుతీగమీదకొంగయున్నది- ఆ- కొంగముక్కులో శివలింగమున్నది॥కంటి॥ నూతిగట్టుతుదను మొక్కనాతియున్నది-ఆ-నాతినెత్తిమీదపెద్దకోతియున్నది-కోతినాతిమీద పరంజ్యోతియున్నది- ఆ-జ్యోతియందెయేగంటిశుడుస్థిరమైయున్నాడు ॥కంటిమయ్యాకైవల్యము॥

౩౮.—రాగము అనంతభైరవి - ఏకతాళము.

పల్లవి.

సంధ్యావార్చేవిధము సందుతెలియిండీ ।

అనుపల్లవి.

సంధ్యతెలియనివాడు సద్బ్రాహ్మణుండగునా ॥సంధ్య॥

చరణములు.

సంధ్యనిస్సంధ్యలునుబొందిలోనెయుండు- బందెసంధ్యలుమానిపై సంధ్యగనుడీ ॥సంధ్య॥ అదినీటతో యథమధ్యస్థాదిసుకళ-అదియవిద్యుల్లేఖ-అనగమరియాః ॥సంధ్య॥ అదియసీవారశూకాగ్రసూక్ష్మంబనుట - విదితాపోజ్యోతి ఓంకారమామెః ॥సంధ్య॥ ఓం యిత్యేకాక్షరంబనిచక్షులనదుమను జేరివినరాదా - చక్షువేమనను మనసేచక్షువు చంద్రమామనసోజాత ॥సంధ్య॥ చక్షుస్సూర్యో అజాయతేయని - అజనుతయేగంటిగురుకళనెరుగరాదా ॥సంధ్య॥

౩౯.—రాగముఖారి - అటతాళము.

పల్లవి.

గుట్టుదెలిసితెలుసుకోనరె - గురుతుగానుజాణలారా॥

అనుపల్లవి.

బట్టబయటనుండుదీని - భావమెల్లను ॥గుట్టు॥

చరణములు.

గండుపిల్లిలోకమెల్లా-గారవించియేలగాను - కొండయె
లుకలొక్క రెండుకొలువుజేసేరా - అండబాయకచిలు
కలైదుఅదిరిగాచుకుండగాను - పండుకోతులొక్క రెండు
ప్రహారితిరిగేరా ॥ గుట్టు ॥ ముప్పుప్పుగొడ్డురాలి మూతి
నొక్క కొడుకుబుట్టి - గొప్పకొండలేను మ్రింగిగుటకపెట్టె
రా - ఉప్పుచప్పుయనక నొకదుప్పికిమింటికెగయగాను - క
ప్పగంతులేసితోలికఅవిచంపెరా ॥గుట్టు॥ భువిసినోరులే
నిమిడతపులిని మ్రింగెనమ్మదాని - వివరమెటిగియొక్కన
క్క వికవికనవ్వేరా - అవిరళముగదెలిసిన్నాడ అలవికాదు
యెవరికైన - తలపయేగంటిగురుడు తానె తెలుసూరా ॥గు॥

౪౦.—రాగముహిందుస్తాని - ఆదితాళము.

పల్లవి.

చదివినందుకు మోక్షసాధనంబేది ।

అనుపల్లవి.

చదువకుండినజనులుసాధింపలేదా ॥చదివి॥

చరణములు.

సకలంబు బ్రహ్మమనిచాటంగశ్రుతులందు వాకచోటలే
దనుచువను వంగవలెనా - ప్రాకటముగప్రకృతి-విడిచినయ
పుడె - అకలంకమై బ్రహ్మంబవుడెగనుబడును॥చదివి॥ గరిమ
తోమత హృదయకమల మధ్యమునందుపరిపూర్ణుడనిశ్రు
తులుబలుకుచుండగను - గరమర్థితో మాతృగర్భంబునం
దునురితల్లి నెరుగనిమాయతగులాటలాయె ॥చదివి॥ పర

మగురుడేశాంత భావజ్ఞుడైవెల్లు వరగ వదినాల్గుజగజ్జాల
ముగా - పరమగురుడేగంటికర్తనందీశ్వరుడు - కరుణజీవగా
ముక్తిగలుగుటేగాక ॥చదివినందుకుమోక్ష॥

౪౧.—రాగము దేశికతోడి - రూపకతాళము.

పల్లవి.

కోరికోరిపరమగురుని కోరిచేరరే।

అనుపల్లవి.

కాలకర్మజన్మములను కడకుజిమ్మరే ॥కోరికోరి॥

చరణములు.

కాలిమడిమగుదమునందుకదలకుండనొత్తిపట్టి - మూాల
బంధతత్త్వగతినిమురియుటెవ్వరే ॥కోరి॥ కంటిలోనయింటి
నడుమకంటిలోనుకన్నుదెలిసి - కంటిపాపనంటిపెనగుఘను
లుయెవ్వరే ॥కోరి॥ చూపులోనెచూపుదెలిసి చూపులో
నెరూపుచూచి-చూపులోనె సుఖముపొందె శూరుడెవ్వ
రే ॥కోరి॥ నాదుపంచకంబుతెలసినాదుపంచకంబువిడిచి -
నాదులయముజెందినట్టినరుడుయెవ్వరే ॥కోరి॥ ప్రాణాపా
నవాయువులనుపరగనైవేద్యంబుచేసి - పూనికాయసిద్ధి
పొందెడుపుణ్యులెవ్వరే॥కోరి॥మాటలాడక అమృతమానెడు
మేటిబ్రహ్మరంధ్రముననుమేటిహంసతోను గలిసిమెలగు
టెవ్వరే ॥కోరి॥ పరమగురుడేగంటిభవ్యలింగమూర్తికరు
ణ- పరమలింగసుఖముజెందు ఘనుడుయెవ్వరే ॥కోరికోరి॥

౪౨.—రాగము సావేరి - అటతాళం.

పల్లవి.

సాగనైనకన్నుల చూపుబుడుగకగాని।

టి - నిలుకడొక్కటిలేకనిప్పుడు - దక్కినట్టుగమాటలాడి - మీా - దయకుపాత్రులమన్నమాత్రమె ॥అ॥ తనువుధనము నుసంపదయుతానెనసియుండి గురునికొసగక - వెనుకవెను కనుగాచుకొని మరిదినదినంబునుసేవజేయక గుణములవి మూడణగిపోవునా - జీవేశ్వరులకు గుణములణిగటితావు దెలుసునా- ఆవరణములనుతెనుచుకొని పైతేలనిచ్చునా- అరిషడ్వర్గములను- దుందునకలుగపడదన్నకుండునా - అన యముతద్బోధితంబగు- ఆత్మతత్వమాతెలుగజాలక- తనక ముగతనబుద్ధితియగగ మనను నిలుకడలేనివారికి ॥అ॥ కొం తెగురువులశిష్యవర్గమువెంటదగిలి బాధసేయుచు- తుంట మాటలునేర్చిసాధుల - గెంటుజేయుచురంటుకొని బల్ తంటతగువులబాధజేతురు - మీారెంత మీాకంటెమేమెయె క్కువందూరు-గోవింద- అని- ముక్కంటి- మాపనివారటం దూరు - ఇటువంటివారలుయుంటయింటనుయెత్తుకూళ్లదిం టు - తమమననువచ్చినట్టుగ కంటుకువాదంబు లుడుగని కొంతెలకునుదుర్మార్గజనులకు ॥అ॥ బుద్ధిచాలకసేయుబో ధిది - సిద్ధమగుశ్రీకంబగిరిని - శుద్ధమళ్లవరహరిపై - బుద్ధిసిల కడలేనివారికి॥ అడిగినప్పుడెచెప్పగూడునా॥

౪౫.—రాగము నాదనామక్రియ - చాపుతాళము.

పల్లవి.

రామభజన సేయరా - లమిడీకా ॥

అనుపల్లవి.

౧. ...మణచర- దగిడీకా॥రామ॥

చరణములు.

ధూమధామములేమి జేసునోము కొన్న ఫలమెకాని - తాముతాముతరలి పొయ్యేదారిన్నైతె తెలుసుకోర ॥రా॥ కండక్రొవ్వుచేత నిట్లు తిండిపోతులనుగూడి - ఉండబట్టక తిరుగబోతే గండమేలతప్పునయ్య ॥రా॥ తల్లిపిల్లయిల్లువాకి లెల్లమాయకల్లగాని - దొర్లదోసి యముడుచాల కర్లగొట్టిపొర్లసేను ॥రా॥ టక్కుపిక్కు లాడిముచ్చు కుక్కరీతి మొఱుగవద్దు - జక్కలేటికల బిగిరినిచక్కనయ్యన ట్టెబ్రముక్కు ॥రామభజనసేయర ఓమిడీకా॥

—*(పోదోట బ్రహ్మంగారి కీర్తనలు.)*—

౪౬.—రాగము సురటి - ఏకతాళము.

పల్లవి.

అదిగోచూడవే మనస - ఆత్మలోముక్తి ॥

అనుపల్లవి.

పదిలముగసాధింప బ్రహ్మంబౌతావగును ॥

చరణములు.

బ్రహ్మబ్రహ్మంబని భేదించికొలిచెదరు- బ్రహ్మబ్రహ్మము గాదుపరగంగవినుడి- బ్రహ్మబ్రహ్మంబైతె కుమ్మరాకారమున-బొమ్మలను జేసుకొనితానమ్ముకొనునా ॥అ॥ విష్ణుబ్రహ్మంబని యుభయందుకొలిచెదరు- విష్ణుబ్రహ్మముగాదు విశ్వంబులోను- విష్ణుబ్రహ్మంబయితె కృష్ణావతారమున - విటక త్తెలనుగూడి తాకష్టపడునా ॥అ॥ శివుడుబ్రహ్మంబని సృష్టిలోగొలిచెదరు-శివుడుబ్రహ్మముగాదుసిద్ధంబుగాను-శివుడు

బ్రహ్మాండంబై తేజరిల్లుచు- తేజమునుచేధరియించి- కాటిలోపలశివుతుకలియ దిరిగిపోనా ॥అ॥ ఆరుమాటినిదాటి మేరుశిఖరముమీాద - ధీరముగవెలిగేటిధీవరేణ్య - పదిలముగపూదోట ప్రభువు నంటినయపుడె - ఘనమైనమోహాబ్ధికడనీదబడును ॥అదిగో॥

౪౭.—రాగము కాపి - చాపుతాళము.

పల్లవి.

అదిరాముక్తికిత్రోవ - ఇదిరాసాధించు ।

అనుపల్లవి.

పదరాయీబూటకంబొప్పదురాన్నామది ॥అ॥

చరణములు.

వదలాకగురుకొల్వవలెరానెరనమ్మి-పదపడిలోచూపు చెదరనియ్యకురా ॥అ॥ బొమ్మరింటిలోమంచిసామ్ము ఉన్న దిరా-ఆసొమ్ముదక్కించుకొనెకసూటియున్నదిరా॥అ॥ఆరు వాకిళ్లుమూసిఅందుర్గొదవినుచు - పరులుకూడినచోటయే కాంతమునను ॥అ॥ ధీరతనమున సన్నదిడ్డిదూరెదవు - కా రుచీకటిలోన కదలకటునిలచి ॥అ॥ పొలుపొంద గురుబోధ భూతియెగజల్లి తెలివిచే చీకటిగూట దివ్వెముట్టించి ॥అ॥ తెలతెలతెల్లవారేభానుడుదయించె- అలపట్టపగలైచుక్క లుగనుపించె ॥అ॥ చెలరేగికళలతోచంద్రుడుదయించె-అల వీరపూదోట రామన్నయితడు ॥అదిరా॥

—(విడెప్పదాసువారి కీర్తనలు)—

౪౮.—రాగము సావేరి - ఆదితాళము.

పల్లవి.

చెడుగుడాడెనె - మారంగయ్య చెడుగుడాడెనె ।

అనుపల్లవి.

చెడుగుడాడెనె - మారంగయ్య చెడుగుడాడెనె ॥ చెడు ॥

చరణములు.

చెడుగుడుగుడుయని- పలికెటినడుమను నాడినవిడిబడి- ఆడాడను పదేడులోకములు యెడలేకెప్పుడు - వాడవాడలోవడిగలవాడై- ముడివిడిచిమాజేట్రిమింగి ॥ చెడు ॥ నాటకవీధిలో నేటుగనెనరుగ - ఆటలాడుచును అటుయిటుఅవల- వటవృక్షముపై వటపాత్రుండై- ధిటుడైజీవిలోదివ్యవిరాడై- నటనమార్గమున నాటకధారియై- చాటుచుచతురాక్షరినిమ్రింగి ॥ చె ॥ రంగరంగవైభోగరంగమున రాధాంగుండై- బంగనబయలుగ- చెడుగుడుగుడుయనిజంఘులుచాచుచు - రంగుగపంచాక్షరినిమ్రింగి ॥ చె ॥ అంతింతకునొక అంతస్థానమున- కాంతికాంతకేకాంతంబౌకడై - కుంతలములలో కుంటేనకాడై- అంటియింద్రియాసంధానుండై - అంటిఅంటకను ఆత్మలోనతడై - సందుపడాక్షరి నంగిటమ్రింగి ॥ చె ॥ సత్తుచిత్తుసదానందండై - సకలాత్మలలోసర్వముతానై- సర్వశేషియైసర్వేశ్వరుడై-సిద్ధులలోపలచిదానందుడై- శాశ్వతముగ శతకోటివిలాసుడై- సతతముసత్యమైశక్తిసహితుడై - అష్టాక్షరి నంతలోనమ్రింగి ॥ చె ॥ దశనాదంబుల దశవీధుల దేవేంద్రులోకమున దేహము లిమిడియు-దాసదాసదాసానదాసులకు- దాసుడైనవిడెప్పదాసునికి ద్వయమునాంచారుదేవి యిలద్వయకృష్ణసానితో ద్వైతుండై - దేశదేశదేశాధీశ్వరుడు హరితానుతానెతత్వము తత్వము - యెతిపతియేకాక్షరినిమ్రింగి ॥ చెడగు ॥

—*(చిత్తూరునరసింహదాసుగారి కీర్తన.)*—

౪౯.—రాగము హిందుస్థానీకాపి - ఆదితాళము.

పల్లవి.

ఎక్కడజూచిన బ్రహ్మమయంబని చక్కగ నెఱుగును-సుజ్ఞాని॥

అనుపల్లవి.

అక్కరబడి వేమన్నగురు జేరక-తిక్కైమెఱుగును-అజ్ఞాని॥

చరణములు.

వాదభేదములు- అణచిసద్గురు - పాదము జేరును- సుజ్ఞాని। మీదనున్న ఘనచే తెఱుగక రస - వాదముగోరును-అజ్ఞాని ॥ఎక్కడ॥ జ్యోతిని రామయుభ్రూమధ్యంబున - ఖ్యాతిగ గాంచును-సుజ్ఞాని। కోతివలె నేవెఱ్ఱిచూపులు చూచుచు నీతినిమానును-అజ్ఞాని ॥ఎక్కడ॥ రాక్షసభూజనకూటమునంటక-మోక్షముజెందును-సుజ్ఞాని। దీక్షలుబొందియుపేక్షవిడువకయమ-శిక్షతనొందును-అజ్ఞాని ॥ఎక్కడ॥ దూషణభూషణదేహంబనుకొని- రోషముద్రుంచును-సుజ్ఞాని। వేషధారుడై మానకరాగ-ద్వేషమునుంచును-అజ్ఞాని॥ ఎక్కడ॥ చిలుకవలెనుచిత్తూరిశివునితో- పలికినవాడే- సుజ్ఞాని। పలుమరు వరకవి నరసింహదాసుని తలువనివాడే-అజ్ఞాని॥ ఎక్కడబూచిన బ్రహ్మమయంబని- చక్కగనెఱుగును సు॥

౫౦.—రాగము ధన్యాసి - ఆదితాళము.

పల్లవి.

మాయను వరికే మర్మము ఉన్నది
నాయమువినవే ఓమనసా।

అనుపల్లవి.

కాయములోపల-ఉపాయముకనుగొని
మేయవలెఁ బరమే-ఓమనసా ॥మా॥

చరణములు.

అండపిండ బ్రహ్మాండములన్నియు కుండలియనవే న్రా మనసా - దండిభావమిది దారిజూపితినిముండమోపివలెనుండకేమనసా ॥మా॥ చెట్టుయెక్కుటకుగుట్టుదెల్పెదను పట్టుపట్టవేన్రామనసా - పట్టువదలకనుబ్రహ్మామనీలో ముట్టివిడువవలెన్రామనసా ॥మా॥ తంటలమారిగనై కంటిచూపులోఅంటిమాడవలెన్రామనసా - కొంటెతనము ఆరింటవిడిచిగురినంటి చూడవేన్రామనసా ॥మా॥ తిరుపతివేంకటరమణుఁడెగురుడని యెఱుకగఁ బవకేన్రామనసా- ధరణిలో నరసింహదాసుని వాక్యము-పరమనివినవేన్రామనసా॥మా॥

౫౧.—రాగము మధ్యమావతి - ఛాపుతాళము.

పల్లవి.

నాదంబతి జాగ్రతగా విను మనసా -
సాక్షాత్ సద్గురు ప్రణవ నాదం।

అనుపల్లవి.

నాదంసద్గురుబోధం సంశ్రుతివేదం అక్షరభేదం।
దశవిధనాదం బతిజాగ్రతగా వినుమనసా॥

చరణములు.

ఇరుగిరులకుపైగానెక్కి - వినుమిక్కిలిగాగురుని కీలకమునదక్కి - యిరుగిరులకును ఇష్టదైవమును చిలుకగునగు

చుచు- చిత్తదృఢంబున పురమును వెడలిపరమునుజేరి- సరి గరిగరిగరిసప్సోహంబనుచును ॥పా॥ కంటిపాపనుకట్టివేసి - కర్మములను జంటబాయకకట్టికోసి - కంటిపాపనుకిలనుగ పెంచి-మంటిబొమ్మనుమిణుకుగదిద్ది - గుంటనక్కను కూ యకగట్టి-ఘుంటానాదముఘుణఘుణవూచుచు॥నా॥పట్టువిడు వకపట్టుబట్టి పక్వముతోడను పిట్టనుబట్టిబిగియకట్టి - పట్టు విడువక - పరమహంసనుతిట్టుతిట్టక - తియ్యనిఫలములుచె ట్టుపైగనుచేరిచరింపుచు- దిట్టముగా యిలధింధింయనగా ॥ నా॥ ధరనుఘటికాద్రియందునిలచి - యన్నమహాత్ముడైన హరినిమదినిదలచి-ధరలోధగధగ మెఱయుచుమూర్తిని - సు రలుమెచ్చ యీనరలోకంబున - చెఱుకుపాలుచెల్ చెల్ మనగను- నరసింహదాసునిచేరిభజించి॥నాదంబతి॥

౪౨.—రాగం నాదనామక్రియ - ఏకతాళము.

పల్లవి.

హరిఓం హరిఓం అనరా - ఆదిబ్రహ్మమేగనరా ।

అనుపల్లవి.

హరిఓం - హరిఓం అవిఘ్నమస్తు శ్రీహాయ

గురు ఓంహరిహరి హరియనరా ॥హ॥

చరణములు.

అంతర్యామమునగనరా - అది- అయిదక్షరములు అన రా - అంతర్యామమునఅబ్బితే బ్రహ్మము ఆద్యంతమైజ్యోతి రూపమై - రూపమందున సూక్ష్మమువెలుగై నాదబిందులై నాలుగుయోనులై - ఒకటై, రెండై, మూడై, నాలుగై, అయిదై, ఆరై, ఆరింటిలో ఆడుచుపాడుచు- ఆత్మరూపుని

అందముగనుగొని ॥ హరిఓం ॥ శంఖుచక్రములు గనరా అష్టాంగయోగములువినరా - శంఖుచక్రమున శాస్త్రములాయై- ఆరింటిలో ఆకాశంబై అష్టభుజంబుల సృష్టికర్తయై త్రిలోకమందున దేవతులైనై - అయిదు అయిదు యిరువై అయిదింటిలో- అకారఉకారములు రెంటినివిడిచి - మకారమందునయెక్కజూచుకొని- ఓంకారంబునయొకటిగానిలిచి॥ హరిఓం॥ అకారబంధమువినరా ఓంకారబీజముగనరా- అకారఉకారముల రెంటినివిడిచి - అయిదక్షరములు హరినారాయణయని అంగములోపల లింగముకనుగొని - లింగమందుననిలచి యుండినగురు నిత్యముసత్యమునిజమనినమ్మి- సద్గుణంబున సత్యవంతుడై సర్వమందున చిన్నిరూపమై చిన్నిరూపమునజేరిశివాయని ॥హరిఓం॥ దండిగురువులను గనరా సామాన్యముకరినంబిదిరా- దండిగగురుడేనిండుతేజమని - కుండలివాకిలి కోటదాటిహరి - ఆరుదళంబులు అష్టాక్షరినై - అక్షరమందున అఖండరూపమై రూపనామములు రెండునువిడిచి సుందరనాభునిసూక్ష్మముగనుగొని - సూక్ష్మమందున చూపునిలిపి-కంటిబొమ్మను కలసిచూచుకొని గురువేమన్నను మదినినిలుపుకొని - నరసింహదాసుని నమ్మినిలచినీవు ॥హరిఓం హరిఓం॥

౫౩.—రాగము నాదనామక్రియ - ఏకతాళము.

పల్లవి.

కుక్కనుబట్టగవలెరా జీవా-కుక్కనుబట్టగవలెరా।

అనుపల్లవి.

కుక్కనుబట్టె పక్కవమున్నది ముక్కలుగట్టర ఓరన్నా

చ ర ణ ము ౫.

కొక్కొర కోయనికోడికూయగా నెను - అక్కరబడితాసి దన్నా ॥కుక్క॥ కొండముచ్చువలెకొంతసేపుతానిండియుం డుసురోరన్నా - నిండియున్నదని యెడబాసియుండిన కొండ లెక్కదిగునోరన్నా ॥కుక్క॥ పట్టువిడిచిన పెద్దలకెల్లనుపట్టు సాధనమోరన్నా - ఘట్టిగనమ్మముఘటమునపాల్గుచుపొట్ట పేగులో-మోతన్నా ॥కుక్క॥ అంతర్మధ్యాకాశమందునవం తములాడుర- ఓరన్నా - ఇంతఅంతలకుచూడను శక్యము యెంతమాత్ర మిదికాదన్నా ॥ కుక్క ॥ తిరుపతివరగిరి తేజ రూపునితరిమిపట్టరా-ఓరన్నా ధరణిలో నరసింహదాసుని శరణనిగురుసెరుగగా- ఓరన్నా॥ కుక్కనుబట్టగవలెరా॥

౫౮.—రాగము ధన్యాసి - చాపుతాళము.

ప ల్ల వి.

కామముమరచే నీమముయున్నది -
రామనామరామయను-ఓమనసా ।

అ ను ప ల్ల వి.

ప్రేమతో సద్గురు వేమనచిన్మయ నామమునమ్మవే-ఓమనసా॥

చ ర ణ ము ౧.

నీవు నేను అనుబవానువచనార్థముల తావు తెలియవే - ఓ మనసా। దేవుడైనపరమాత్మునిరంజన దేవు నెఱుగవే- ఓమన సా ॥కామము॥ ధనధాన్యంబులదలచగ నేటికి ఘనము కాదె విడుమనసా । మానక ఆత్మధ్యానము మనకుమూలమైయు ది-ఓమనసా॥ కామము॥ గురునిగూడిసదానాదుల దిరుగు ... వే - ఓమనసా । తరుచుగనీవును తన్మయ

మందుచు వెలువకనిలువవే- ఓమనసా ॥కామ॥ ధరణిలో
చిత్తూరిపురమునకరిగిరి- వరదునికోరవే- ఓమనసా ॥కామ॥

౫౫.—రాగము ఝుఝాంరి - ఏకతాళము.

పల్లవి.

జీవమా - మాయాజీవమా ॥

అనుపల్లవి.

జీవమా - మాయా జీవమా ॥

చరణములు.

జీవమా నీకెంతదెల్పినదోవ తెలిసినదువవేమి - కావర
ములణచి సద్గురు భావమందునిలువవేమి ॥జీవ॥ ఆశలనేఅ
హామువిడిచియాశతో శ్రీరామభజన - నాసికావనముచేరి
దాశరధేయునవెహీన ॥జీవ॥ నీతిమార్గులనువెతకి నీయవస్థల
న్నివిడిచి - వ్రాతఫలముతెలునుకొని వాక్కుమూసిధ్యాన
మాడవె ॥జీవ॥ ధరణిపైశ్రీనరహరియనిమాపు రేపుయొక్క
టిగ - నాదబిందుకళలయందు నాట్యముద్రొక్కంగరాద॥
జీవ॥ తిరుపతిమాంపాహి వేంకటగురునినీలోగోప్యముగను
ధరణిలోనరసింహ్మదానుని- పరమచిత్తద్భధముజేసి ॥జీవ॥

(వరనారాయణ దానులువారి కీర్తన.)

౫౬.—రాగము దేశితోడి - రూపకతాళము.

పల్లవి.

బ్రహ్మజ్ఞాని గుఱుతు లీరీతుండు ।

అనుపల్లవి.

జ్ఞానఖడ్గముచేత నజ్ఞానముఛేదించి - మానసముపండి-
మమతలీడిన బ్రహ్మజ్ఞానిగుఱుతు లీరీతుండు ॥

చరణములు.

మదమత్సరములనుమాయపరచియు-నిష్ఠ। చెదరకమనసు
నిల్వగ నేర్చెరా।దృష్టి-చెదరకచిత్కళలం జేరురా। అంటి-ము
దురువెన్నెలబయలుగనియేరురా।పూని-యెదురులేకనులయ
మయ్యేరురా- నిదురజెందినగతి నిలచినయోగికి - గదలెత్తె
ప్పులపాటు వదిలుండురా ॥బ్రహ్మ॥ అశాపాశము లేని
యనుభవజ్ఞానికి। మోసబుద్ధులువానిజేరవురా।జంట- శ్వా
సముల శబ్దమణగుండురా। దాని - వాసమేగురు స్థలమని
యుండురా। దేహ - వాసనవిడిధరనుదిరిగేరురా। కాసుల
మీద నిరాశజేయుచు। పర-మేశానందముబొందియొక్కై
యుండిన ॥బ్రహ్మ॥ బాలోన్మత్తపిశాచగుణములతో। లీలజే
యుచుధరనుదిరిగేరురా। వానికి - కాలునిభయమెందు లే
కుండురా। చిన్న - నీలతోయదమధ్యనిలచేరురా। అందు -
వాలలాడుచు ముక్తిగోరేరురా। గాలిమనసుదృష్టికదలకుం
డినవాని। కేలోకమునభయమేముందిరా ॥బ్రహ్మ॥ సాధుసంగ
ముచేసిభేదవాదముమరచి।నీదినాదనుసాంతం లేకుండురా। వా
నిపాదాలపై కాయల్గాచుండురా- దేహం - నాదికాదని
మఱచితిరిగేరురా। యెంతో-బాధలైననుసంతోషించేరురా।
బోధవేదాంతసిద్ధాంతమతములనే। వాదులసాంగత్యం విడి
చేరురా ॥బ్రహ్మ॥ ధరనుసద్గురువులతరచిచూచితెవారి పరి
పూర్ణయనుభవమిట్లుండురా। శ్రోత్ర - యెఱిగినవాడెగుర్తె
ఱుగునురా।లోక- నరులకుయిదియంధకారమురా। నిజ- వర
యోగినడిచె శ్రోత్రవరయుడియేనురా।వరనారాయణ దాసు
వివరమిట్లుండగ గుఱిలేనిగురుసంఘముగొననేరాదు ॥బ్రహ్మ॥

—*(నారాయణ గురువులవారి కీర్తనలు.)*—

౫౭.—రాగము. వరాళి - ఆదితాళము.

పల్లవి.

మాయను నటికినవాడు గురురాయనితో జతగూడు॥

అనుపల్లవి.

పాయుచు విషయము రోయుచు సతతము
యేయెడ చూచిన యేకము తానై ॥ మా॥

చరణములు.

కుండలినటు భేదించి యఖండము గనుభావించి - అండపిం
డబ్రహ్మాండములంతట నిండి పండి యానిర్వికల్పమున॥ మా॥
మూడు రువాకిళ్లు మూసి యిమూలకవాటము దీసి - ఇడ పింగ
లజోడు గూడుకొని మూడు గడచి - యిమూలము తానై ॥మా॥
ఆధారమున రేచించి మణిపూరకమున కుంభించి - కోరినకోరి
కలన్నియు నివారణ జేసెను నారాయణ గురుపారాయణ చే॥
మాయనునరికినవాడు॥

౫౮.—రాగము. నాదనామక్రియ - ఏకతాళము.

పల్లవి.

ఆనందమయుడు గావలెను॥

అనుపల్లవి.

పూని తాను తానై యున్న - తావు గనవలెను ॥ ఆనం ॥

చరణములు.

కామములకడ కొత్తవలెను అష్టపాశంబుల మడచను
సమయింపవలెను॥ఆన॥ ప్రేమసద్గురు జేరవలెను దుష్టతా
మసపు దుర్గుణము తొలగింపవలెను॥ఆనం॥ సత్యమే మదిని

ల్పవలెను-అసత్యదేహముమీఁదఆశవిడువవలెను-భక్తిమ
దిలోనిల్పవలెను జీవన్ముక్తిమార్గముతాను ముందెఱుఁగవ
లెను॥ ఆనం॥ అక్షరాత్మకుఁడుకావలెను మూఁడక్షరంబుల
భావమదితెలియవలెను - దీక్షాధికారికావలెను-మోక్ష
కాంక్షచేతసద్గురుఁజేరవలెను॥ ఆనం॥ నిద్రరాకడదెలియ
వలెను దానిభద్రపఱచుక యోగనిద్రఁబోవలెను-చిద్రూ
పమిపుడెకనవలెనుఖేచరీముద్రకీలెఱిఁగిసద్గతిబొందవలెను॥
ఆనం॥ వేషభాషలుమానవలెను తన్నుదూషించువారిని
భూషింపవలెను-కాషాయధరుఁడుకావలెను నాదఘోషవీ
నులయందుఘోషింపవలెను॥ ఆనం॥ చూపుమనసొకటిగ
జేయవలెను-సర్వ-వ్యాపకుండై చిన్మయాత్మగనవలెను
మేడమీఁదికిజేరవలెను-అచట-జోడుబాయక హంసజూడ
గనవలెను॥ ఆనందమయుఁడుగావలెను॥

౫౯.—రాగము. సావేరి-అటతాళము.

పల్లవి.

అన్నమేబ్రహ్మమురా జీవునకాధారంబనరా॥

అనుపల్లవి

అన్నముబ్రహ్మము ఆదిస్వరాజై
ఎన్నరానిపరమేకముతానై ॥ అన్న॥

చరణములు.

ఆదిఅనాదియురా అన్నము ఆపోజ్యోతియురా-ఆది
బిందునై అమనస్కంబై ఆదిమధ్యమునఅంతరాత్మయై॥
అన్న॥ మూఁడుగుణంబులురా అన్నమునాదముతోఁగన

శా.-మూడుమూలమైనుక్రిపదంబై మూటికినిలక-డమూలముతానై ॥ అన్న ॥ చతుర్వర్ణముర అన్నమువ్రతద్వపమురా - శాంతమూర్తమైశివమైపరమై చతుర్వ్యక్తిడై చతురాక్షరిమై ॥ అన్న ॥ నాదమునినబదురా నారాయణగురుడురా - ఆదిమూర్తియైఅఖిలాండంబై ఆధారంబున అక్షరరూపము ॥ అన్నమేబ్రహ్మమురా ॥

౬౦ —రాగము. మధ్యమావతి - ఏకతాళము.

పల్లవి.

అంతాచిన్మయ అఖండమ 'వైము ఆనందో బ్రహ్మానందం॥

అనుపల్లవి.

వింతగాను అనుభవమంతయు దెలసి
యంతరాత్మనుచింతసేయవే॥అంతా॥

చరణములు.

స్థూలసూక్ష్మములుతానై సుకరంబై సురసేవ్యంబై ఫాలభాగమునబహుశోభ్యంబై పావనమై ప్రత్యక్షంబై మూలబ్రహ్మమైను క్రిపదంబై మూటిమూటిమూడావలతానై -కాలాకాలంబై కళాతీతమైకళలుమించిచితకళలు వెలుంగుచు ॥అంతా॥ పంచబ్రహ్మమైపంచాక్షరమైపంచభూతమైప్రణవంబై పంచపంచయిరునై అయిదులుతానై పంచవాక్యములు - పంచశూన్యములు అంచితముగఅభిమానముతానై ॥అంతా॥రిక్తశ్వేతనిరాకారంబైసమ్యంబై ధూమాకృతియై ముక్తికిమూలమునమూర్తిత్రయముగ - ముదమునజూచెటివున్గురిలో - శక్తిసహితమైశివమైపరమై

శాంతంబై మహాభావంబై వ్యక్తంబై - వేదాంతసారమై - వె లుగులోపల వెలుగు మనుచున్నది ॥ అంతా॥ పటికిచాయారకర్ర మయుచుందుము - ఎరుగరుతమలోనుండగను నాటకధా రుడునారాయణుడై - కోటిసూర్యులకాంతులతో వెలుగు చు ॥ అంతాచిన్మయమఖండ ॥

౬౧.—రాగము ధన్యాసి - ఆదితాళము.

పల్లవి.

మోసపోకమూడాశలు - మొదటనేకోసివేయవలెరా ॥

అనుపల్లవి.

దేశములోపరదేశికుడుండే - వాసి దెలియవలెరా ॥మో॥

చరణములు.

శేషశాయిపాదారవిందములు సేవింపగవలెరా - మూ సినముత్యమువలె నేమురియుచుండవలెరా - భక్తితోడతన భావములో-నిజభక్తుడుగావలెరా - శక్తిమాయలకుచిక్క క దృఢచిత్తుడుగావలెరా ॥మో॥పిండాండంబున బ్రహ్మాండం బును పెనగిచూడవలెరా - ఉండెడితారకమండలమందున త్రానునికిసేయవలెరా - నిండియేకమైయుండినతనమది నీ రుసేయవలెరా - పండువెన్నెలై ప్రభలెటితేజం- బయలు జూడవలెరా ॥మో॥ గాఢాంధంబున రేయుంబగలును-క లసిచూడవలెరా - వాడెవాడై యుండినఘన నిజవాసునె రుగవలెరా-ఉన్యక్తుడై విషయేంద్రియంబుల చేరకుండ వలెరా - నిద్రవహారములువిడిచి ఖేచరిముద్ర తెలియవలెరా ॥ మో॥ నిద్రలోఘునభద్రమైనముద్ర దెలియవలెరా-చిద్రూ

షంబునగలిగెడిజీవుని సత్తుదెలియవలెరా-ఉశ్వాసనిశ్వా సంబులువిడిచే-ఉపము తెలియవలెరా-బున్సనవినశే అసురగాలిలో-భేరివినగవలెరా ॥మోస॥

౨౨.—రాగము నాదనామక్రియ - చాపుతాళము.

పల్లవి.

సత్తుచిదానందయోగి॥

అనుపల్లవి.

చిత్తలతాబద్ధచిన్మయయోగి ॥సత్తు॥

చరణములు.

చిత్తమనేపట్నమందు చిన్మయుడనేరాజు రాజ్యము చేయగాను-బుద్ధియనేమంత్రితోను-యిట్టి- పురుషార్థము నుతలపోయవలెను ॥స॥ భూతిపూసితెనేమి-యిట్లు, పూర్థ్వపుండ్రము బెట్టినపురుషార్థమేమి - మూడుగుణంబుల కామి-యిట్ల, మూర్ఖుడవై తెనుమునిసిద్ధుడౌనా ॥స॥ ఒడలునీళ్లదడుపనేమియిట్ల-వ్రేడలునీళ్ళదడిపినూపిఃబిగబట్టనేమి-జడలుధరించితెనేమి-యిట్లు-జడలుధరించితెజన్మపావనమా ॥స॥ భూమిలోపలనొక్క చెట్టు-అది-పుట్టినప్పటినుండిభోగాలపట్టు - కామక్రోధంబునబుట్టు-అది, కాంక్షింపభవరోగములకాటపట్టు॥స॥ తొమ్మిదితూటులబాన-అది-కల్మషంబులకెల్లకాపైనగూనా - నమ్మరాదురగురుడాన-అది, నాశంబుజెందునునానావిధానా ॥స॥ సతిపతులిద్దరుకూడి ప్రేమరతిసేయశుక్లశోణితములుగూడి-సుతుడాయెగర్భమువీడిదాన-సుఖములేమరదానివిడిచిపెట్టెరా॥సత్తో॥

న్నిది వాకిళులమూసి దొంగలుండేచో టెల్ల శోధించిచూచి - తుమ్మెనాదముపైను తుర్యమైనసమాధిని తానిల్వవలెరా॥ స॥ ఆమగురుని బట్టవలెరా - పది - యామగుఱుని బట్టి బంధించవలెరా - వేరొక్కటని తెలియవలెరా తానునెళవైనయాచోట తానిల్వవలెరా॥సత్తు॥ తల్లిదండ్రులెందరున్న - యిట్లు, తమ్ములు బావలు తగ చుట్టకొన్న - యెల్ల బంధువులెందరున్న తానుతర్లిపోయ్యేవేళ తనకెవ్వరన్న ॥సత్తు చిదానంద॥

౬౩.—రాగము ముఖారి - చాపుతాళం.

పల్లవి.

ఎన్ని జన్మములెత్తి - ఎన్ని తపములు జేసి -
ఈజన్మమెత్తితివి మనసా।

అనుపల్లవి.

ఎన్ని విధములనైన నేరూపమున గురుని
ఎడబాయకుండవే మనసా॥

చరణములు.

చదువులన్నియు చదివి సన్యాసిమార్గమున సంచరింపగనేల మనసా - చదువులలోనున్న సారంబు దీసుకొని సందేహములుమాను మనసా ॥ఎన్ని॥ అక్షరంబులు నాల్గు కుక్షిలోనుంచుకొని అక్షరంబెరుగవే మనసా - అక్షరంబుల మరుగు సుక్షేత్రమున జేరి సాక్షివై యుండవే మనసా ॥ ఎన్ని ॥ ఒనరు గాథల మధ్య వాసిగా జేసుకొని వాదములుమానవే మనసా - ఒనరదేహములోనున్న ఓనమాలుగుణియించి ఓంకారమును జూడు మనసా ॥ఎన్ని॥ కలకాలమాత్మలో

చక్షుముద్రకుకీలుదెలుసుకొనుందుమనసా - కీలుచక్షువులలో
ను-శఖాలుగుణియించికరకంతునిజాముమనసా ॥ఎన్ని॥ త
ల్లిగర్భమునందుతొల్లిచదివినచదువు-మర్గచదువవలెనిత్య
మనసా-తల్లడముపడబోక తథాలు గుణియించితత్వంబు
తెలియవేమనసా ॥ఎన్ని॥ ఎనిమిదిగణములనుయొగదోలివే
గమునవేదములుపాడవేమనసా - ఏమరకనెప్పుడు యార
లవలుగుణియించి యెత్తియేనుగునెక్కుమనసా ॥ ఎన్ని ॥
కొండలేమనుదాటికుండలీయగ్రమున- అందబాయకనుం
డుమనసా-కొండతారాయుడు కోర్కెలిచ్చేమంటె ఉండి
శ్రీగురుజేమమనసా ॥ ఎన్నిజన్మము ॥

౬౪.—రాగము పున్నాగవరాళి-చాపుతాళము.

పల్లవి.

బయలేభావనసేయరా-బ్రహ్మానందం
బయలేబాయకయుండం ।

అనుపల్లవి.

బయలేభావనసేయబ్రహ్మానందంబాయె
భయభక్తిసద్గురునివాదములేనమ్మి ॥బయలే॥

చరణములు.

కంటినిబిగబట్టరాబిగియబట్టి మింటమనసుబెట్టరా -
జంటకేతులమధ్యసారముగనిపట్టి ఘంటనాదముచెవినంటి
కోరికయేలరా ॥బయ॥ గుండుమీదికిజేరరా-మీదికిజేరి-
ఖండకానుపిమీరకరా - నిండుపున్నమినాడుపండువెన్నెల
బైట-అందబాయకసచ్చిదానందమునుబొందరా॥బయలే॥

సహజానందము జెందరా-ఆనంద మొందిన సరసిజాక్షుని జొం
దరా-మహిమతో యే(ప్రొద్దు మాచిన్ని గోపాలవిహితము
తోడుత వెలయు తారకయోగి శా॥బయు లేభావన సేయరా॥

౬౫.—రాగము ధన్యాసి - ఆదితాళము.

పల్లవి.

గురుపుపదేశంబాయెగదా-ఇక

అనుపల్లవి,

పురాకృతంబులు లేవ్రగదా ॥

చరణములు.

పరము తానని వరములొసగుచు - శిరమున నుతన
కరమునుంచెను ॥ గురుపుప ॥ పరాకువలదని చరాచరము
నొక - సరిగగనుమని స్థిరముజేసెను ॥గురుపుప ॥ అరిట
నంటి-ఆరాటమణచియు- విరాట్టు దెల్పె స్వరాట్టుడగుమన॥
గురుపుప॥ ధరనుగుత్తికొండపురమున వెలసిన- నపుల(బ్రో
చెడుమురారియగుశ్రీ ॥గురుపుప॥

——(పరశురామనరసింహదాసువారికీర్తన)——

౬౬.—రాగము మాయామాళవి - చాపుతాళం.

పల్లవి.

ఇదిగోర గురుకీలకం జీవావినరా-

అనుపల్లవి.

అల్లదిగోరయోగసాధనము-ఇది॥

చరణములు.

ఇదిగోర(శ్రీగురుపదద్వంద్వములు నీహృదయములోవ

లవదలకదలచితే ॥ఇది॥ కొండమీదపెద్దగుండుయున్నదిరా - గుండులోపన్నంపుగండియున్నదిరా - ఆగండిలో నొకపంటుపండియున్నదిరా - ఆ-పండనుభవించితేబ్రహ్మజ్ఞానంబ్రహ్మమురా॥ఇది॥ధాత్రిలోనమొక్క గాత్రమున్నదిరా - గాత్రమునకుచిన్మయనేత్రమున్నదిరా - నేత్రమందునగురుసూత్రముదెలిసి - పాత్రమెరిగితేనుబ్రహ్మాస్మియవురా॥ ఇది॥ చూపులోనునీలరూపమున్నదిరా - రూపములోనొక్క దీపమున్నదిరా - దీపములోనున్నతేజస్సుగలసితే-పాపముగానిగితత్వమసియవురా ॥ఇది॥ అయిదైనులు యిరువైయైదైయున్నదిరా-ఐదింటిమీదనుఆత్మయున్నదిరా - ఆత్మనుమథియించిఅమృతముసేవించి - అనుభవమెఱిగితే, అయమాత్మబ్రహ్మమురా ॥ఇది॥ గురువాక్యములునాలుగుగురుతెలుగవలెరా - గురుతెఱిగినంతనేపరములానౌరా - పరశురామునివరనరసింహయోగికిపరమపదముబట్టబయలైయున్నదిరా ॥ఇదినోరగురుకీలకం॥

శివపురమువారికీర్తనలు.

౬౭.—రాగము. జేగడ - త్రిపుటతాళము.

పల్లవి.

నిండుపున్నమనాడు- పండువెన్నెలబైట॥

అనుపల్లవి.

నిండియున్నదియేమిరా- పన్నగుదేవా॥

చరణములు.

రెండుమూసినమునేత్రామండలమునజాడ-దండిబాట

యుసురదురా-సద్గురుదేవా॥ నిందు॥ రొదమతుమ్మెదలై సు
రొదలుచేయుచున్నవి- నవులకాంతలనుంచురా-సద్గురుదే
వా॥ నిందు॥ చూపులో శివపురమూవు చూచినయపుడే -
దీపకాంతులు మెదురా- సద్గురుదేవా॥ నిందు॥

౬౮.— రాగము. మోహన - అటతాళము.

పల్లవి.

పొందుగానుసమాధిలో బయలందిసుఖమునుజెందరా॥

అనుపల్లవి.

ముందుగాగురుబోధచే ఆనందమునచెలువొందరా॥పొం॥

చరణములు.

రెండుశ్రోవలుమూసి వాయువు రేచకంబానరించరా -
కుండలినిభేదించినంతట కుంభకంబానరించరా॥ పొందు॥
మూటికవల త్రికూటమధ్యమునూటిబెట్టుక చూడరా- నూ
టిగానచ్చోటనీవు పగటిచుక్కను గాంచరా॥ పొందుగా॥
ఆరుచక్రములరసి సూక్ష్మద్వారమార్గముచేరరా - చేరువ
గుపదియారింటపొంతగ- పూరకంబానరించరా॥ పొందు॥
మేలిమిగ శివపురవిహారుని మూలమిదియని తెలియరా॥
నీలతో యజమస్త్యమందునవిజమునీవై వెలయురా॥ పొం॥

(ఆదికేశవులవారి కీర్తన.)

౬౯.— రాగము. కాంభోజి - అటతాళము.

పల్లవి.

చేరెడునీళ్లకుభూమెల్ల తడిసెను తెలుసుకోర॥

అనుపల్లవి.

ఆరుపుగణములకు యిరుపమంటపమూనెమ తెలుసుకోర॥

చరణములు.

చింతమానుమీఁదచేమంతి పువ్వుపూసె తెలుసుకోర - దానిచెంతనున్న కోతిపులిపిల్లనీనెను తెలుసుకోర॥ చేర॥ మూఁడుమూలలపెట్టెమూతతీసి నేర్పు నేర్చుకోర - ఆమూతతీసితె పెద్దభూతముకనుబడును తెలుసుకోర॥ చేరెడు॥ అంబులపొదిలోనకొమ్ముటేనుగుబుట్టె తెలుసుకోర - ఆకొమ్ముటేనుగుమీఁదకుఱుచబాలుఁడుపుట్టె తెలుసుకోర॥ చేర॥ అమ్మమ్మయొకకప్పఅయిదుపాములమ్రింగె తెలుసుకోర - దానిపొడినిండనిప్పులువసంతమాడెను తెలుసుకోర॥ చే॥ గుడిమీఁదనొకనక్క కూతలుబెట్టెను తెలుసుకోర - దానిమెడమండెఘంటలుమ్రోతలుమ్రోగెను తెలుసుకోర॥ చే॥ తెలియనివారికియేడాదిగడువిస్తి తెలుసుకోర - దీనిఅన్వయంబూఁదూఁరిఆదికేశవుఁడెఱుగు తెలుసుకోర॥ చేరెడు॥

(వీరాస్వాములవారి కీర్తన.)

౭౦.—రాగము. యమునాకల్యాణి - తాళము రూపకము

పల్లవి.

ఉన్నాడమ్మాబిస్మయప్రభువు - ఉన్నాడమ్మా॥

అనుపల్లవి.

ఉన్నాడునిజముగ సుషముదెలిసిచూడ కన్నచోటనె ముక్తికాంతతో వెలుగుచున్నాడమ్మా॥

చరణములు.

ఎనుబదినాలుగులక్ష జీవరాసులయందు నాటకధారుఁడై నటనసల్పెడుప్రభువు॥ఉన్నా॥ శుద్ధనిర్వాణసమధ్యసంత

గ్నత్యముద్రద్వినళపద్మము సుష్మ దివ్యమై వెలుగుచు ॥ ఉ
న్నా ॥ చూపు రూపునంటిచూడగచూడగవింత - చూపు
చూచెటిచోటుచోద్యమై వెలుగుచు॥ ఉన్నా॥ ఆరుచక్రము
లపై ఆగ్నేయమందున్న - మేరుశిఖరమునందు తాండవ
కృష్ణుడు॥ ఉన్నా॥ మూడుమూర్తుల కాదిమూలమైన -
వీరస్వామి చేయుపదేశమందినవారికి॥ ఉన్నా॥

(విజయకవివరుని అష్టకంబులభావము)

౭౧.—రాగము. కల్యాణి — చాపుతాళము.

పల్లవి.

మొసలు మీదుగ తలలు క్రిందుగ
మొలచియున్నది వృక్షము॥

అనుపల్లవి.

మోదమలరగ మింటిమీదను మదగజము విహరించెరా ॥

చరణములు.

చిడిమి పట్టిన బంటుకై వడిచీమ యేనుగు మ్రింగెరా-సద
యుడౌ మళ్ళూరి రాఘవసార్వభౌమదయానిధే॥ మొసలు॥
చింతబుట్టిన రాతిమీదను చింతమానొకటాయెరా- అంత
లోనె దానిలోను చేమంతిపువ్వులుపూచెరా - పంతమా
డుచు కప్పయొక్కటి పాముకై దిట్టి మ్రింగెరా - వింతగానిది
నిజము మళ్ళూరి వీరరాఘవదయానిధే॥ మొసలు॥ విత్తువే
గుచు కేక వేయుచు యూగెనుంచము మ్రింగెరా- గొట్టెయొ
కటి మైనపులులనుగొట్టి నెత్తురు తాగెరా - చిట్టిచెట్టున
జాజిపువ్వులు శీకరంబుగపూచెరా - మట్టిపై కపిలీఫలం

బులుపుళభూరిరామదయానిధే॥ మొనలు॥ శ్రీరంచెమానో
కగృహములోపలకోటిసింహములుండెరా - అంచితముగ
నన్నెటనియొకసామజముపదియించెరా - పంచెవన్నెచిలు
కలై దోకపర్వతమునుభక్షించెరా - మంచితత్వజ్ఞానమిది
మళభూరిరామదయానిధే॥ మొనలు ॥ ఒంటిపాటునరెండు
కోతులుజంటపిల్లలనీనెరా - కంటిననియొకనక్కకడుపున
కామధేనువుపుట్టెరా - వింటిననియొకమకరినవ్వుచువీథిప
బంగులుబారెరా - జంటలీతెవియుంగమళభూరిసార్వభౌమ
దయానిధే ॥ మొనలు ॥ మానసంబునమనుజుడొక్కడు
మానునములుచునుండెరా - కానికానిమ్మనుచుదోమలుక
నకగిరిసికదలించెరా - పేనుయొకయోజనముపుట్టెడుపెరి
కెవీపునమోసెరా - దీనజనమందారమళభూరిదివ్యరామ
దయానిధే॥ మొనలు॥ కన్నుగానకచేపయొక్కటికాత్రుకం
బుననడిచెరా - మిన్నునేలనియనకవిసరిభ్రమించిగంతులువే
సెరా- చిన్నబాలుడుసర్పవాచ్యుడుతీర్చియాకొనిపోసెరా
అన్నరోయున్నతమూర్తిమళభూరిదివ్యరామదయానిధే ॥
మొనలు॥ ఉర్విమీాదమహానుభావుడువిజయకవియుమరేం
ద్రుడు- వపుసతోదీనితెలిపినవారెయప్పవధానులు- నిరుప
మాంబుధిచంద్రమళభూరివీరరాఘవదయానిధే॥ మొనలు॥

(మహాత్ముడుమూర్ఖేవారి కీర్తన)

౭౨.—రాగము. ముఖారి - చాపుతాళము.

పల్లవి.

ఊనుచుకోలిమిత్రిత్తులసమరపడపము తెలియవలెరా॥

అనుపల్లవి.

వాదభేదములు అణచి యాత్మలో శోధింపగవలెరా॥

చరణములు.

ఒక్కటి మొదలు వృక్షము లెక్కకుమిక్కిలి కొమ్మలురా- ఎక్కిచూచితె యెంతో పొడుగాకాశమంటినదిరా-చొక్కమైనపండొక్క కొమ్మన చేతికి చిక్కదురా - ఒప్పుగ దెలిసిన వారికి పండు యెద్దనె యున్నదిరా॥ ఊదు॥ రెండు త్రోవలు కూడినచోట రేవుయొక్కటేరా - రెండు రేకుల పద్మము లోపల అఖండ తేజమనరా - ఉండ జూచుకొని ఉనికి దెలుసుకొని యొక్కబెట్టవలెరా- పండు వెన్నెలనగా యెదుకొండల కెగువనురా॥ ఊదు ॥ మూడు యొకటిగా జేసెటందుకు మూలంబిదిగోరా - కూడకట్టను అందు యొక్కనె తాడొకటున్నదిరా - మూడు రేవులు కూడినచోట ముదితయున్నదిరా - వేడుకతో సతిపతి రమియించె మేడొకటున్నదిరా॥ ఊదు ॥ నాలుగుపదవుల నాణ్యము తెలిసె నమ్మికయున్నదిరా- నాలుగార్లతనలో యిరువై నాలుగు యొక్కటేరా - మూలంబిదిగో సాంఖ్య తారక యమనస్క భావమురా - నాలాయము శోధించి చూడక వశము కాదుగదరా॥ ఊదు॥ పంచభూతములు పంచవికారములు వదిలపరచవలెరా - మించిన దురితములారిటి మొదటికి త్రెంచి వేయవలెరా - పంచాక్షరములు భావములోపల పఠియించగవలెరా- పొంచి మహామ్మదు షహా సేను గురుని పాదము గనవలెరా॥ ఊదు॥

శ్రీరామబ్రహ్మమువారి కీర్తన.

83.—రాగము. సాదనామక్రియ - అటతాళము.

పల్లవి.

కారణగురునెరుఁగక తిరుగజన్మములేదు
గురుకరుణబడయవేచిలుకా॥

అనుపల్లవి.

గురుకరుణబడసితేయది మహామధురమైరమ్యమై
యుండునేచిలుకా॥

చరణములు.

మనసాటివారెల్ల మనముచూడగలేకమట్టిపాలైనారె చిలుకా - మనముఅటలమానిమనము సద్గురువెదకి పరమార్థదెలియవేచిలుకా॥ కారణ॥ కాలయముడుమనకు పొరుగింటివాడనుచు కాలాకాలము దెలియు చిలుకా - కాలాకాలములదెలసి కళలనంటిన గురునికంటినడుమను జూడుచిలుకా॥ కారణ ॥ ఫాలలోచనుడందులీనుడై యున్నాడు నిజమనినమ్మవేచిలుకా - మూలకోనలోన మహామ్మాయియున్నది-అదితెలియవేనీవుచిలుకా॥ కారణ॥ రెండునొక్కటిజేసిరేచించిహంసను దండిగాగురిగనవె చిలుకా-దండిగాసద్గురుడుకుండలిపైనున్నాడుపండువెన్నెలనడుమచిలుకా॥ కారణ॥ ఆలుబిడ్డలుయనియాశించియుండినయాగురుని దెలియకేచిలుకా - ఆలుబిడ్డలవిడిచియాశాతీతుని యచ్చోటచూడవేచిలుకా॥కారణ॥ వదలక నుగురుసేవపదిలముగజేసితే-అదినీకుతెలుసునేచిలుకా -

అదినీకు తెలిసితెమదియాత్తగురిగని-ఆదివరునిగలయుచిలుకా॥ కారణ॥ గర్వపడకనునీవునిర్వాణపురమందుసర్వేశ్వరునిజూడుచిలుకా- మనరామబ్రహ్మముగురుడు రమ్యమైయున్నాడు-అతనిదెలియవేనీవుచిలుకా॥ కారణ ॥

—*(సున్నపుగుట్ట రాఘవులవారి కీర్తన)*—

౭౪.—రాగము. సావేరి - ఏకతాళము.

పల్లవి.

భ్రాంచేతునేనెంతోజెప్పినచెంచలముడుగవుభీత్త్వామనసా॥

అనుపల్లవి.

మంచిగురునిసేవించినావిక సందుతెలిసి భజియించవేధుత్తెరి ॥ భ్రాంచేతు ॥

చరణములు.

పొంచిపొంచిబహుమంచిగురునిగృహ- పంచజేరవేఖడవాధుత్తెరి॥ భ్రాంచేతు॥ మంటిబొమ్మలాటంటనుజెలియక-తంటలుజేసేవుతుంటవ్రధుత్తెరి॥భ్రాంచేతు॥ పట్టుగసున్నపుగుట్టరాఘవులపట్టువిడువకవే ఛీఛీలుచ్చా॥ భ్రాంచేతు ॥

—*(వేంకట గురువులవారి కీర్తన)*—

౭౫.—రాగము. యమునాకల్యాణి - ఆదితాళము.

పల్లవి.

ఊరికిపోవలెగాపరబయలూరికిపోవలెరా॥

అనుపల్లవి.

ఊరికిపోవలెదారితెలుసుకొని మేరుశిఖరమునవెలిగెటిత్రావుకు॥ ఊరికి ॥

చరణములు.

ఏడుకొండలెక్కినదుమును మూడుయేఱ్లుదాటి-కూడిన నదులనువేడుకకనుగొని కూరిమితోనాగ్గురునివిడిచి॥ ఊరికి॥సన్న దిడ్డిమారిపున్నమువెన్నెలబయలులలో- కన్నవారికికనుగొనపోవలెతిన్నగనన్నపుదారి తెలుసుకొని॥ఊరికి॥ కంటిలో వెదకినను కానక మింటిలో వెదకినను- కంటికిమింటికి రెంటికినడుమనుయొంటిగచీకటియింటిలోకనుగొని ॥ ఊరికి॥ జోడుపాములుండుచూడగపడిగలెత్తియాడు - కోడెకాడుమణిమంత్రముగోలుచు- నాడుచుకన్నులజాడలుగనుగొని॥ఊరికి॥పంచకోశములనుతనలోనెంచిచూడగాను- సంచితమిది శ్రీవేంకటగురుకృప తెలుసుకపోరా హంసనుగూడి ॥ ఊరికిపోవలెరా ॥

(బాలకృష్ణ దాసువారి కీర్తన.)

౭౬.—రాగము. పున్నాగవరాళి - చాపుతాళము.

పల్లవి.

ఎక్కడతిరిగినలేమురా జీవన్ముక్తి తనలోతత్త్వమునందిచూడరా॥

అనుపల్లవి.

ఎక్కడతిరిగినలేదు తనలోతానుమనసుచెదరక - ధిక్కరించిచూపులోపలకుక్కవతోమనసునిలుపక॥ ఎక్క॥

చరణములు.

ఆరుమూడుయేడుతొమ్మిది - యెనిమిదిపన్నెండునాలుగుకమలమధ్యమందు-గురునిజేర్చికంటిబొమ్మనకలసిచూ

డక॥ఎక్క॥పదియుయిరువైయైదుముప్పైయారుతత్వజ్ఞాన మందు - కనులమధ్యనుగుఱుతుశేర్చికంటిబొమ్మనుకలసి చూడక॥ ఎక్క॥ ఊరివాకిటకూతలామె-వినగవినగవింత లాయెదాసుడేనివాసుడాయెబాలకృష్ణునిలీలలాయె॥ఎక్క॥

(శివయోగీంద్రులవారి కీర్తన.)

౭౭.—రాగము. తోడి - అటతాళము.

పల్లవి.

కొలువైయున్నాడె సద్గురుమూర్తి కొలువైయున్నాడె॥

అనుపల్లవి.

కొలువైయున్నాడుకోటిసూర్యులకాంతిమేలైనభ్రూ మధ్యమేడలోపలతాను॥ కొలువై॥

చరణములు.

లలనరోవినవేసద్గురుమూర్తిఅలివేణివినవే - ముల్లోక ములకాదిముక్తికారణమతడు-పల్లవపాణిరోయుల్లాసము లోనిపుడు॥ కొలువై॥ ఉన్నతముగనుచిత్కళలలోచెన్ను మీఱగను-మన్ననతోగురుమార్గముదెలిసితెసన్నుతాంగి నీలోస్వామిసద్గురుమూర్తి॥కొలువై॥ మట్టుమీఱగనుకుం డలియనెపెట్టెయులోను - గట్టుమీఁదనెపుడుఘనతేజలింగ మైకాంతిప్రకాశించుకలికిచిత్కళలతో॥ కొలువై॥ ఎఱు కలోపలనుమఱువులేనిమెఱుకతానగును- ఎఱుకెపరశివు డనిమెఱిగినశివయోగిరుద్రుని-భావములోనెపుడుబాయు కసద్గురుడు॥ కొలువై॥

(తరిగొండ వెంగమ్మగారి కీర్తనలు.)

౭౮.—రాగము. నాదనామక్రియ - ఆదితాళము.

పల్లవి.

సద్వస్తువయుండే నన్ను నిలుపరా సద్గురునారాయణదేవ॥

అనుపల్లవి.

అద్వయమైపరమామృతమై ఘననిరంజనమై వెలుగుచునుండే॥ సద్వ॥

చరణములు.

ఇరువైయైదిటిఁగూడి జనించిన యీస్థూలాంగము నేనొల్ల। సారవగుపదునే డింటినిఁగూడిన సూక్ష్మశరీరము నేనొల్ల। గరిమయవిద్యాకరముగ వెలిగే కారణతనువు ను నేనొల్ల। సరవినిజాగ్రతస్వప్నసుషుప్తుల జాడలు నెందుట నేనొల్ల॥ సద్వస్తువ॥ సారెకుజననమరణంబుల కిరవైనసంసారంబును నేనొల్ల। భూరిసుఖంబును దుఃఖంబు నునొసగెడు పుణ్యాపాపముల నేనొల్ల। జారిమఱల దిగబడు హేతువులగుస్వర్గనరకముల నేనొల్ల। తీరననుత్వంబున తెగనీయని దివ్యపదంబును నేనొల్ల॥ సద్వస్తువ॥ ఖరఖర మండల ముఖమండలముపై కలసిమెలంగుట నేనొల్ల। పరగమహాప్రళయమునుమూల ప్రకృతిని బొందుట నేనొల్ల। తిరిగిసుషుప్త్యాదులనుదయించేదీనదశలను నేనొల్ల। తరిగొండనృకేసరివెంకట గిరివరనిన్నికవిడువగ నేనొల్ల॥ సద్వస్తువయుండేనన్నునిల్పరా॥

౭౯.—రాగము. కాఫి - చాపుతాళము.

పల్లవి.

చెనుడంటె నేమి-మంచిదియంటె నేమి - నీవు॥

దాయె - తమగతిగానక్షతహతహాలాయె - స్వామిశ్రీతరి గొండనరహరియాయె - సాయాద్రివాసుడే శివశంభుడాయె ॥ శివుడంటెనేమికేశవు ॥

౧౫.—రాగము ఆనందభైరవి - అటతాళము.

పల్లవి.

జ్యోతివెలుగుచున్నదమ్మా దానిలోతు తెలియరాదెకొమ్మా

అనుపల్లవి.

పాతాళగగనకళాతీతమైసర్వ -
భూతములందుప్రఖ్యాతిగపరమాత్మ ॥జ్యో॥

చరణములు.

ఎవరిచేచిక్కదోయమ్మదానివిధమిట్టిదనిచెప్ప రాదుగదమ్మా - శివకేళిలోగూడిసిద్ధించుభావమైపూనిక్రమమునచాలబుధులందునయాత్మ ॥జ్యో॥ మాయలో మాయైనదమ్మ-దాని-మహిమ తెలియకూడదమ్మ - మాయకులోగానుమాయకువెలిగాను-రేయుబగలునొక్కరీతిగపరమాత్మ॥జ్యో॥నానారూపములైనదమ్మా-తిరిగి-తానుతానై యున్నదమ్మా - పూనిత్రికూటములోననిత్యానందజ్ఞానములోనిదానముగనాత్మ ॥జ్యోతి॥ కనకమయమైయున్నదమ్మా-తిరిగి-కనవచ్చుకనరాదోయమ్మా - ఫణితోడగూడుక పగలురేయొకరీతి-తనువులోపలనీలతామరసమునందు॥జ్యో॥ ఎఱుకలోమెఱుకైనదమ్మా-సర్వ-మెఱిగేసాక్షియైయున్నదమ్మా - పరిమాణువుగావిశ్వపరిపూర్ణముగనాత్మ గురుచంద్రుడగుశ్రీతరిగొండనరహరిరూపమున ॥జ్యోతివెలుగు॥

౪౨,—రాగము ఆనందభైరవి - ఏకతాళము.

పల్లవి.

బ్రహ్మమేదో తెలుప[illegible]బ్రాహ్మణులారా ॥

అనుపల్లవి.

పరబ్రహ్మమేదో తెల[illegible]య్యా బ్రాహ్మణులారా॥

చరణములు.

బ్రహ్మమేదో తెలుపర[illegible]భ్రాంతి[illegible]క జీవునకు - [illegible] రహితమైన మోక్షగతికిపో[illegible] ॥బ్రహ్మ॥ నిర్మలాంతఃకరణులగుచు నిత్యంప్రకా[illegible] - సత్యం బని శ్రుతిమీరెఱిగినందుకు ॥బ్రహ్మ॥ బ్రహ్మకర్మములను జేసుకొనుచు గాయత్రిమంత్రము చదివి - బ్రహ్మసూత్రమందు నిష్ఠ బ్రహ్మాధిపతి బ్రాహ్మణో మమ దేవతాయను భావమెఱిగినందుకు॥బ్రహ్మ॥ రేపుమాపు సంధ్యవార్చి రేచించి ఓంకారమందు - ఆపో జ్యోతి హంసోహంస్వాహేతియని మీరెఱిగినందుకు॥బ్రహ్మ॥ యజ్ఞక్రతువులను చమీరు యోగము యాగము చేసి - భర్గో దేవస్యధీమహి సవితృర్భవతి భావం బెఱిగినందుకు ॥బ్రహ్మ॥ ప్రాణాపానవ్యానోదానసమానముల నుగూర్చి - ప్రణవధ్యానులై వేదాంతం సోమపానం యజ్ఞం స్వర్గం అని మీరెఱిగినందుకు ॥బ్రహ్మ॥ ప్రొద్దెరిగి ప్రొద్దున లేచి ప్రొద్దుచెప్పపంచాంగము - సుద్దులందు - ఓంనమోసిద్ధ ప్రజాపతిం ధ్యాయేయని మీరెఱిగినందుకు ॥బ్రహ్మ॥ నిందు వేడుకతో తరిగొండ భ్రమరాంబ - ఊర్ధ్వ కుండలి ప్రణవము హాత్మ్యంసు బ్రహ్మాణ్యాగురుడని మీరెఱిగినందుకు ॥ బ్రహ్మ॥

౭౮.—రాగము నాదనామక్రియ - అటతాళం.

పల్లవి.

జీవానీవునిమగ్నమైలేవా-నిన్ను॥

అనుపల్లవి.

భావించిచూచితే బ్రహ్మమేకావా॥

చరణములు.

పరగదేహముషేడిపండు - లోన-తరుచుగపురుగులు తొలిచేటిపండు- తెరచాటుమాంసపుదిండు-దీని-తెరగెల్ల చక్కగా తెలిసితేబండు॥జీవా॥ మునుకొనితొమ్మిదితూట్లు-యీ-తనువుకారణమనితగనమ్మెదెట్లు- కనుగొను దీనిలో గుట్టు-చాల-పనిబూనివినబో తేబహుసిగ్గుబొట్లు॥జీవా॥ బలుభోగములకిది బాట-దీని-వలపుసాలుపుతెల్ల వడిగంట్ల మూట - వెలయుస్వప్నప్రాయమూట-నీవు- నిలిచితెతెలి సేవునీకిదెబాట॥జీవా॥ పరగదేహముమంటిపాలు-యీపి కట-సంసారమువిడిచితేమేలు- సకలభోగములింకచాలు శ్రీ-అకలంకతరిగొండహరివై మమ్మేలు ॥ జీవానీవు ॥

౭౯.—రాగము ఆనందభైరవి - ఆదితాళము.

పల్లవి.

శ్రీగురునికొనియాడవేవో రాజహంసా॥

అనుపల్లవి.

రాజయోగివై వెలుగుచుండవే వో రాజహంసా॥

చరణములు.

ఏమిపద్మములమీద రాజహంస-నీవు - ఆకోపద్మము

చూడవేవో రాజహంస॥శ్రీ॥దండితేజమైయున్న దేవ్రా రా
జహంస-చూడ - రెండురేకులున్నా వేవో రాజహంస ॥శ్రీ॥
రెండురేకులనడుమ రాజహంస - చాలనిండుగంగయము
నలుండు రాజహంస ॥శ్రీ॥ నిండుగంగయమునలలో రాజ
హంస-చాల-చంద్రఖండకిరణాలుండు రాజహంస చంద్రఖం
డకిరణాలలో రాజహంస-నది- కుండలిరూపమున్నా దేవో
రాజహంస॥శ్రీ॥కుండలితుదవెళ్లెవేళ రాజహంస-అల్ల ఘో
షవినవచ్చునేవో రాజహంస ॥ శ్రీ॥ నాదబిందువులలో రా
జహంస-కళ-భేదరహితమైయున్నా దేవ్రా రాజహంస॥శ్రీ॥
సచ్చిదానందభావము రాజహంస-నీవు- సత్యమని తెలియ
వేవో రాజహంస॥ శ్రీ ॥ చిత్తనగత్వంపదము రాజహంస-
అల్ల-సత్తనగతత్పదము రాజహంస ॥శ్రీ॥ ఆనందమే అసి
పదము రాజహంస-పూని - తానుతానై యున్నా దేవ్రా
రాజహంస ॥శ్రీ॥ కానవచ్చే చోటనాది రాజహంస-కను-
కంటచూచి తెలియవేవ్రా రాజహంస॥ శ్రీ॥ చూపుమాపు
రొకటిజేసి రాజహంస-అందు చూడగలయలవునే వ్రా
రాజహంస ॥ శ్రీ ॥ దృక్కు-దృశ్యములులేక రాజహంస-
అందు-తెలివితుర్యమైయున్నా దేవ్రా రాజహంస-నిర్గుణక్ష
ప్తిమాత్రమె రాజహంస-అందు- నిర్మలపరిపూర్ణమవుదు
వు రాజహంస॥ శ్రీ ॥ పిండాండబ్రహ్మాండములు రాజహంస-
అందు-పెనగొనిలయమవునేవో రాజహంస॥శ్రీ॥ సంశయ
ములిడువవేవ్రా రాజహంస-పరమ - హంసభావము తెలి
యవేవ్రా రాజహంస॥ శ్రీ॥ ఖండభావములిడువవేవ్రా రా

పామరజనులారా మీరు భ్రమలువిడువండీ॥

అనుపల్లవి.

భ్రమలువిడిచి భక్తితో గురుసన్నిధి చేరండీ॥పామర॥

చరణములు.

నిత్యముగాదండి యీదేహము - సత్తుదెలియండి - సత్తుదెలసి నిత్యమైన సాక్షిని వెదుకండి ॥ పామ ॥ సాక్షియనగ నాత్మసుమ్మి - సత్యమనగ తజేసుమ్మి - సత్యము నుదర్శించి మీరు నిత్యులరై యుండండి ॥పామర॥ పంచభూతములను మీరు బాగుగ దెలియండి - పంచాతీతుడైన పరమాత్మను గూడండి ॥పామర॥ ఆరుదొంగలుండే చోటు నుఅందిచూడండి - అందిచూచి తిత్తులరెంటి యదిమిపూదండి ॥పామర॥ పంచకోశములను మీరు ప్రత్యేకించండి - ప్రత్యేకించి పండువెన్నెల బయలు చేరండి ॥పామర॥ శ్రోత్రములందు నాదబ్రహ్మము చోద్యము తెలియండి - విశ్రుత ముగ త్రికూటమందున సూక్ష్మము జూడండి ॥పామర॥ కాశికి పొయ్యేజనులార మరి గంగలో మునిగేనరులారా - గంగా యమునన డుమనుండే కాంతకు పేరడగండి॥పామర॥ ఎంత దూరమనుచు మీరు వెతలుపడకండి - కదలక మెదలక కన్నులనడుమనున్న కాశినికనుగొండి ॥పామర॥ హంసుడైన ప్రణవమంత్రము అజపాఖ్యపునండి - హంసనెరిగి మెలగిన పరమహంసలుగ నరండి ॥పామర॥ ప్రణవమే బ్రహ్మమనుచు భగవద్వాక్యము తెలియండి - ప్రణవమందే ముగ్గురుమూర్తులు పుట్టినకొండి ॥పామర॥ తత్వమస్యాది వాక్యములు

తప్పక తెలియండి - దేహమందే తత్త్వమనుచు తెలివిగజూడండి॥పామర॥ అరుదైనతంగేళ్ల యుండు గురుని జూడండి- ఎటుకతోను శేషాచలయోగిని జేరండి ॥పామర॥

౭౯.—రాగము హిందుస్తాని-ఏకతాళము

పల్లవి.

పంచవన్నె చిలుకలార పయనముగట్టండి ॥

అనుపల్లవి.

ప్రయాణభేరి వేసిపరమగురుని జేరండి ॥పంచ॥

చరణములు.

తత్త్వములనేయీ పెనుబట్టిత్వరగా నడువండి- తప్పకుండసూటిగమధ్యదారినిరన్నండి ॥పంచ॥ ఈ పెలువ్రానిబాటలోను వేగమెరన్నండి- ఈమంత్రయములనుబట్టియెంచి త్రుంచండి॥పంచ॥ దారిలో నాగ్గురుదొంగలుదాచుకొన్నారు-దారితప్పిపో తెమీరుదక్కబోరండి ॥పంచ॥ భీకరమైన దొంగలజూచి బెదురులువ్రానండి - ప్రణవమనే బాణాసనమునుబయలుపరచండి ॥పంచ॥ బయలుపరచిప్రణవమంత్రముపలుకుచునుండండి - పలుకులోనెదిరుగుచునాతనిపట్టిపెనగండి॥పంచ॥ రెండుతిత్తులంటీయూదిదిడ్డిదూరండి- దిడ్డిలోపలదిటవుగనాత్మను తేటగజూడండి॥పంచ॥ చూపులోనే చూడండి రూపులోనే కానండి - చూపురూపు రెండొకటిజేసి సుందరాంగిని గూడండి ॥పంచ॥ చక్రగాత్రభూమధ్యమందునిక్కిచూడండి- శేషాచలయోగిగురుశ్రీ - చెంచురాజునుగూడండి ॥పంచవన్నె చిలుకలార॥

౯౦.—రాగము నాదనామక్రియ - ఆదితాళము.

పల్లవి.

చూచివత్తాము రారమ్మా శ్రీచెంచు రాజగురుని॥

అనుపల్లవి.

చూచివత్తాము రారేసుదతులారమనను - శ్రీశుద్ధ సహస్రారమందుశయనించియున్నగురుని ॥చూచి॥

చరణములు.

పరమహంసుడటపరమాత్ముండట - ప్రణవస్వరూపుడట ప్రణవమేపలుకుట - బ్రహ్మంబతడటపరమగురుండట - పరమపదంబటపరులకందడట - వరయోగులకటవరములిచ్చునట ॥చూచి॥ ఆత్మారాముడటఅఖిలాత్ముండట - ఆనందుండట అంతటనుండట - ఆదిమూలమట అద్వయబ్రహ్మమట - అష్టాక్షరుడట అందరిసముడట - హరిహరాదులకటఅందనివాడట ॥చూచి॥ వేదాంతుండటవేదసారుడట - వేదవేద్యుడటవిశ్వేశ్వరుడట - విశ్వగర్భుడటవిమలపరుండట - వేదాతీతుడటవేరుచేయుడట - వేణునాధుడటవీనులకింపట ॥ చూచి॥ నిర్వికల్పుడటనిరంజనుండట - నిర్వికారుడటనిరుపాధికుడట - నిగమవేద్యుడటనిర్మలుండట - నీరజాక్షుడటనిర్గుణుండట - నిటలమందెయుటనాసికవీథియుట ॥చూచి॥ సూత్రధారియుటసుందరాంగుడట - సర్వసముండటసర్వసాక్షియుట - సర్వేశ్వరుడటసత్యపంధుడట - సర్వాత్ముండటసర్వముతానట - శేషాచలయోగినటస్థిరముగనేలినారట ॥చూ॥

౯౧.—రాగము ముఖారి - ఏకతాళము.

పల్లవి.

హంసను దెలియఁగా - మదిలో సంశయింపకురా॥

అనుపల్లవి.

హంసను దెలిసి తేను నీకు హింసలన్ని దొలఁగిపోను ॥హంస॥

చరణములు.

కుంభీపాకనరకమందు కూలిపోకురా- కుటిలబుద్ధులట్టె విడిచి గురుని జేరరా- గురుసేవయందు నీవు కుదురుగనిలువరా- గుఱుతు దెలిసి సూటి బెట్టి కుండలి దాటరా॥హంస॥నిశ్చయంపు భక్తితోను నాసికమెక్కరా- నాదబ్రహ్మములోపల జొచ్చి నాట్యములాడరా- నిర్గుణధ్యానము చేత నిజమును దెలియరా- నిటలమందున సాక్షిని జూచి నిమ్మళించరా ॥హంస॥ మూడారు వాకిళ్లయొక్క మూతను దెలియరా- ముమ్మూలకోనలోను మురియుచునుండరా- ముక్కోటి జలములందు మజ్జనమాడరా- మనోలయంబర్యోగము మక్కువ దెలియరా ॥ హంస ॥ పెదవులు బంధించి నీవు ప్రణవము బలుకరా- ఆధారాది ప్రాకారములను అరసి చూడరా- మాతతో సమానభావము మనసున నిలుపరా- నిత్యముగా నివిహంగమార్గము వెతలు విడువరా ॥ హంస ॥ సారమైన వర్ణత్రయమునకు సాక్షిని దెలియరా - సాకారధ్యానము చేత సత్యముగన వలెరా - శేషాచలయోగి చెప్పిన చిత్రము దెలియరా- శ్రీచెంచురాజు గురుని వేడి స్వామిని జూడరా ॥హంసను॥

౯౨.—రాగము నాధనామక్రియ - ఆదితాళము.

పల్లవి.

వ్యర్థము కావద్దె చెలియా వ్యసనము పడవద్దె॥

అనుపల్లవి.

వ్యర్థమనర్థము ఘుహాసుఖకర్మము-
శ్రద్ధతో దగురు సరణి దెలియక సు॥ వ్య॥

చరణములు.

ధనముచేత శ్రోవ్వినీవు జననములెత్తవే - మానక గురు పాదములను మనసున నిలుపవే ॥వ్య॥ స్వామ్ములయందాశ విడిచి సూటిబెట్టవే - చిత్రములైన నాదములందు సొచ్చి నిలువవే ॥వ్య॥ మారుతమందు పలుకు గూర్చి నోరు మూయవే - పరమాత్ముని భజనచేత పరము గందువే ॥వ్య॥ ప్రణవధ్యానము చేత నీవు బ్రహ్మము నొందవే - భగవద్వాక్యమిట్టిదనుచు బాగుగ దెలియవే ॥ వ్య ॥ గురుడు చెప్పిన గుఱుతు దెలిసి కన్నులు మూయవే - తుర్యము చేసి నాసికమందు - దృష్టినిడుపవే ॥వ్య॥ హేయమనుచు సంసారము వెతలు విడువవే - మాయబొమ్మలాట యనుచు మమతలు విడువవే ॥వ్య॥ చంద్రనాడియందు సూర్యుని సూటిగ నడుపవే - సూర్యనాడి తుర్యము చేసి సోముని నడుపవే ॥వ్య॥ నిటలమందున వెలుగుచున్న నిజమును దెలియవే - నడివీధియందు దిరుగుచు నాట్యములాడవే॥వ్య॥ శ్రీచెంచురాజగురుడు వుండే సహస్రారమంటవే - శేషాచల యోగి చెప్పిన చిత్రము దెలియవే ॥వ్యర్థ॥

౯౩ — రాగము ఇంగ్లీషువర్ణమెట్టు - ఏకతాళము.

పల్లవి.

యోగివరుల నిందలు చేసితె యముని జేరేవు

అనుపల్లవి.

ముక్కువతో గురుసన్నిధి జేరితే - మోక్షమునొందేరు॥ యో

చరణములు.

నిందలుజేసెటి పందలజేరి తెనరకములొందేరు - నాసికములోదృష్టినడిపితే నాధునిజూచేరు ॥ యో ॥ ధనముదాంధులపొందుకలిగితె ధర్మునిజేరేరు - తనువునందేతత్వముదెలిసితె దేవునిజూచేరు ॥ యో ॥ కాసులివ్వక ఘనులనుదిట్టితె కాలునిజేరేరు - కుంభకమునసెక్కిపోతే కుండలిదాటేరు ॥యో॥ అహంకారముచే పెద్దలదిట్టితె అంతకుజేరేరు - అజపకుండలిదెలిసితె పరమహంసులయ్యేరు ॥ యో ॥ ముక్కువతో మూడాశలనమ్మితె మోసపొయ్యేరు - ముక్కుదిక్కుమెక్కబెట్టితె మూలముదెలిసేరు ॥ యో ॥ ఇహమునందుసంపదనమ్మితె నిడుములుపొందేరు - ఎఱుకకలిగితే మదిలో రాజయోగముదెలిసేరు ॥యో॥ కామముచేపరకాంతలగోరితె కష్టములొందేరు - గుహలనడుమ వెలుగొంచు రాజగురునిజూచేరు ॥యో॥ సత్యముగానిలోకమునమ్మితె చిక్కులుపొందేరు - శేషాచలయోగినినమ్మిన చిత్రముదెలిసేరు॥ యోగివరులనిందలుజేసితె॥

—*(జీవముక్తికాంతాసంవాదమైన పలపాట.)*—

౯౪.—రాగము నవరోజు - చాపుతాళము.

పల్లవి.

కొండమీదిచిన్నదాన - కోటిసూర్యప్రభగలదాన।

అనుపల్లవి.

కొండనెక్కే దారిజెప్పవే -
ఓచిన్నదానకోరినిన్నే చేరవచ్చెనే॥

చరణములు.

దారినేనుజూపబోను దగ్గరకురానుబోను-దారిజూప వశముగాదురా -ఓచిన్నవాడా - దారిజూపేగురునిజేరరా॥ కొం॥ శ్రీచెంచురాజగురునికృపనుస్థిరమైన దారితెలిసి- శ్రీఘ్రమునవచ్చిచేరుము - ఓచిన్నదానా-చేరిసిగ్గుబారదోలేనే ॥కొం॥ కొండలోనుగుహాలుండుగుహాలుదాటిన కుండలియుండు-కుండలికిపైగానుందురా, ఓచిన్నవాడా, కోరిరానుతరముగాదురా ॥ కొం ॥ రేచకమునపూరకమున హంస పలుకు లోనగూడి - సొచ్చికుండలి శీఘ్రమె దాటుదు- ఓచిన్నదానా- జూచినీవుచోద్యమందేవే॥కొండ॥ చూపురూపుయొకటిజేసిచిన్నెవన్నెతళుకులుదాటి - చెంతజేరలేవుపోవోయి - ఓచిన్నవాడా - సుందరాంగులతోగూడుము ॥కొండ॥సుందరాంగియనగనీవేసొగసులాడియనగనీవే - చిన్నెలాడియనగ నీవేను - ఓచిన్నదానా - చిత్రమైనశయ్యదోరికేను ॥కొండ॥ అలవిగాదుశయ్యనెక్కహరిహరాదులకునైన - అందరానిపండునేనేరా - ఓచిన్నవాడా - అంటనలవికాదుపోపోర ॥కొం॥ చూపురూపుయొకటిజేసిచిత్రతళుకులువేగమెదాటి - సోహమనేభావముచేతను - ఓచిన్నదానా - చిత్రగతులకూడిమెలగేనే ॥కొండ॥ యోగులకునలవియవుదు భోగులకునలవిగాను - యోగనిష్ఠతెలియుపోవోయి ఓచిన్నవాడా-ఎక్క

వైనపదవిజెందేవు ॥కొండ॥ శేషాచలయోగినినేనేచిన్నా లాడి బ్రహ్మమునీవే - సాక్షి యిద్దరమేకమైతేను - ఓచిన్న దానా - సత్యమైనబయలుచేరేము ॥కొండమీది॥

౯౫.—రాగం మాయామాళవి - అటతాళము.

పల్లవి.

సువ్వీసువ్వీయోగులార-సువ్వీసువ్వీభక్తులార ॥

అనుపల్లవి.

సువ్వీసువ్వీయనుచుమీరలుసూక్ష్మమందరే॥ సువ్వీ ॥

చరణములు.

శృంగాటకమనుతావుజూచియోగమనేరోకలెత్తి రాగమనేవడ్లుబోసిబాగదంచరే॥ సువ్వీ ॥ కుంభకమనుచేట బట్టిపూరకంబునముంచియెత్తి - రేచకంబునపొట్టుచెరిగి రాశిజేయరే॥ సువ్వీ॥ పాపలందెబాటయందుప్రణవమనుప లుకుగూర్చి - పగలురేయి యేకరీతిగ బలుకుచుండరే ॥ సువ్వీ॥ సూటియనుఘటమునందుసోహమనుబియ్యమునచి పరసముగనుగంగయమునజలములుంచరే॥ సువ్వీ॥ కుండ లియనుపొయ్యిలోను కర్మములనుసమిధలునచి - మంట జేయుజంటత్రిత్తులంటియూదరే॥ సువ్వీ॥ మంటజేసి పచన మైనవంటకమును యారగించి - సూటిగాను సహస్రార మందుసొచ్చినిలువరే॥ సువ్వీ॥ సొచ్చినిలచి మచ్చికలరశ్రీ చెంచురాజగురునికరుణ - శేషాచలయోగినిగూడి చింత జేయరే॥ సువ్వీసువ్వీయోగులార॥

౯౬.—రాగము. భైరవి - ఏకతాళము.

పల్లవి.

గొబ్బియనుచుపాడరే కుండలీశయనునకును॥

అనుపల్లవి.

నిర్భరంపుభక్తితోనునిటలమందుసూటిజేర్చి ॥ గొబ్బి ॥

చరణములు.

నాదానుభవునకునునాగేంద్రశయనునకును - నారదాదియోగిబృందమునమ్మియున్న బ్రహ్మమునకు॥ గొబ్బి॥ ప్రణవాదినాదములు భోరుకొని మ్రోయగాను - పూనయోగులందరును మారుతమునుగూడివేగ॥ గొబ్బి ॥ మట్టుగలిగిచట్టలోన దిట్టముగను దిరుగుచుండిన - గుట్టుదెలిసినాసికములో నీటుగానుసూటిజేర్చి॥ గొబ్బి॥ ప్రణవముకుచుమదినిదలచిపలుకుయందుమనసునిలిపి - పరమాత్మునిభజనజేయుచుబాగుమీరను॥ గొబ్బి ॥ కంటిపాపలంటబట్టికొండలాయవేగదాటి - మంటజేసిపాపములను ఒంటిస్తంభపుమేడనెక్కి॥ గొబ్బి ॥ సూర్యసోమవీధులందు శేషాచలయోగినేలిన - పారసాత్ముడై నర్తించురాజగురువునకును॥ గొబ్బియనుచుపాడరేకుండలీశయనునకును ॥

౮౭.—రాగము - ఆనందభైరవి—చాపుతాళము.

పల్లవి.

హెచ్చరికగురురాజ యోగిజనహృదయ

అనుపల్లవి.

హెచ్చరికపరమాత్మ - తెలుపకనుగుణాత్మా ॥ హెచ్చ ॥

చరణములు.

అందరానిచోటలఆనందముగను - చందంబు దెలియు దురుసంతోషమునను - సందడిలేకుండసకలంబుమఱచి- ఉండువనిచూచెదరు పొందుబాయకను॥ హెచ్చ॥ కోటి సూర్యులకాంతిమేటిరత్నములు - సూటిగాచెక్కినశయ్యా పై నీవు - నీటుగానుండువనినిటలముందునను పాటబాడు చునుండురుబోటులందరును ॥ హెచ్చ ॥ మునివరులందరు నునురియుచుండగను - మౌనయోగులుగూడి మక్కువ లరగను - మానసమందుసద్ధ్యానంబుతోను - వేణునాద మువినుచువిమలవీనులను॥ హెచ్చ॥ సోహమనిపలికెదవు సొంపుతోడుతను - సకలజీవులయందు సత్యంబుగాను - శేషాచలయోగిని శ్రీకరంబుగను - స్థిరముగానేలితివి శ్రీ చెంచురాజగురుకృపను ॥ హెచ్చరికగురురాజ ॥

౧౫.—రాగము. శహాన - ఏకతాళము.

పల్లవి.

లాలిముద్దులహంస లాలిపరమాత్మ ॥

అనుపల్లవి.

లాలిముక్తికాంత-లాలిశ్రీకాంత॥ లాలి॥

చరణములు.

శ్రీగురుపాదములుచిత్తమునగోరి - సేవగావింపుడీస్థిర బుద్ధిమీఱి-సకలంబుమఱచియానత్యమునుజేరి-సర్వయో గులహృదయసాక్షికలుషారి॥ లాలి ॥ ముగ్గురుమూర్తులు ముందుగానిలిచి- బాగుగానూచెదరుపొలతిపూరించి-ము

కుక్క-వతో రేచించెదరుమగువనీతొట్టి- పింగళయిడగొలుసులను ప్రేమతో బట్టి ॥ లాలి ॥ సూక్ష్మనరత్నాలమేడలో పలను-నీటుగాపవళించినిదురబోవగను- పాటించియోగులుప్రస్తుతించుచును- నటనములుచేసెదరునిటలమందునను॥ లాలి॥ కమలాక్షిముఖముసోముని గేలిసేయ- కులుకుపలుకులుచిలుకపలుకులనుగెలియ - కుండలిపైనుండికులుకుచునుమెఱయ - కూడెదరుపవనమునుసూటిగా గదియ॥ లాలి॥ ఆరుకొండలమీదనరుదుగానీవు - మెఱయుచుందువుమేటిపరములోపలను-పరబయలుదైవమనిభక్తితోదలచి-వరములుగోరెదరువాంఛతోడుతను॥లాలి॥శృంగాటకమునందుసొంపుతోడుతను - సోహమనిపలుకుచును సుస్థిరంబుగను - సర్వకాలములందు సాక్షిగానిలచి-శేషాచలయోగికినిసేవగావించి॥ లాలిముద్దు॥

(వకుళాభరణదాసుగారి కీర్తన.)

౯౯.—రాగము - సావేరి - ఆదితాళము.

పల్లవి.

శ్రుణుగురువాక్యంచింతయతత్పదం॥

అనుపల్లవి.

చిన్మయపరబ్రహ్మానందబోధం॥ శ్రుణు॥

చరణములు.

త్యక్త్వామలమూత్రదేహం- భక్త్వాభజసద్గురుంనిర్మోహం॥ శ్రుణు॥ అజ్ఞానతమఃపటలాంశుమంతం - ప్రజ్ఞానంబ్రహ్మేత్యాజ్ఞాపయంతం॥ శ్రుణు॥ నిత్యానిత్యవిమర్శనళీ

లం-తత్వమసీతివాక్యానుకూలం॥ శ్రుణు॥ సహజామనస్క-యోగవిలసితం- అహంబ్రహ్మాస్మీత్యనిశంవచంతం॥ శ్రుణు॥ మాయాజగ ద్భ్రాంతివిరహితం - అయమాత్మాబ్రహ్మేతివదంతం॥ శ్రుణు॥ వకుళాభరణస్తోత్రపాత్రం - పోకల-శేషాచలస్యపవిత్రం॥ శ్రుణు॥

౬౫.—రాగము ధన్యాసి - ఆదితాళము.

ప ల్ల వి.

ఎక్కడతిరిగిన లేదురా- జీవన్ముక్తి-పెక్కుదెరగులభ్రమసిచెడకురా॥ ఎక్కడ ॥

అ ను ప ల్ల వి.

నిక్కముగానే దెల్పెదనీకు - చక్కగానామాటనమ్మి - టక్కుడమరకములవిడిచి,దిక్కుసద్గురుపాదమనరా॥ఎక్క॥

చ ర ణ ము లు.

జీవహింసలు వలదువలదురా - ఈతనువులోపల దేవుడేజీవసాక్షిరా - గర్వముకొఱగానిగురువుల - సవినయుడై సేవజేసిన అవగుణంబులుమానుపద్ధతి - లవలేశమైన దెల్పలేరు॥ ఎక్క॥ నిత్యసత్యవ్రతుడుగావలెరా- భగవద్గీతఅత్యంతభక్తితోనమ్మవలెరా - క్రతువులుదాన ములు యెంతో- అతులితంబుగజేసినను - జితేంద్రియుండుగాకను-సచ్చిదానందునిగాంచనేరవు॥ ఎక్క॥ దొంగ బుద్ధులువిడువవలెనురా - గుంటుగట్టునకొంగవలెను నుండబోకురా - సంగరహితుడైన గురునిసాంగత్యమును జేసియష్టాంగయోగమహిమను-రంగుగాను దెలియనేరక॥ఎక్క॥

మేలుకీడులురెండుసమముగా - నిశ్చలత- తలచితత్త్వయ
తొందవలెనురా- ఫాలభాగమధ్యమందున- నీలతోయ
దవిద్యుల్లేఖా - చెలువుగానుదానితుదను- సలలితాపర
మాత్మజూడక॥ఎక్క॥ ప్రణవమెప్పుడుబల్కవలెనురా-ని
త్యమునుపరమహంససోహమనవలెరా - అణవాదిపంచ
మలముల- అనుదినంబునుతొలచివైచి- అణకువతోడు
తహంసపంచాక్షరినియెన్ననేరక॥ ఎక్క॥ ధరనుశేషాచల
గురుడురా నిక్కముగనరహరినారాయణుడేరా- అరమర
లేలరయికను స్థిరమతినిబూనినీవు- ధరణివకుళాభరణదా
సుని-ధీరవాక్యమునెరనమ్మక॥ ఎక్కడ ॥

—*(తేగరాయ భక్తుని కీర్తన.)*—

౧౦౧.—రాగము. వరాళి - ఆదితాళము.

పల్లవి.

నాదమువినరా జీవా॥

అనుపల్లవి.

నీకిదెపరమునకుత్రోవ॥ నాదము ॥

చరణములు.

నాదముదశవిధనాదంబులునై - మోదమలరగనుపాదుక
యున్నది॥నాద॥అష్టాక్షరినిదలచి-నీవష్టమదంబులనణచి-
అష్టకమలముననానందింపుచు అష్టపురంబుల- అంతుదె
లుసుకొని॥ నాద॥ సోహంబనినీవుదలచి- హంసోహంబని
నీవుకలసి । సోహంబనితాచొక్కుచునిశ్చలము- సోహంబ్ర
హ్మముచోటుదెలుసుకొని॥ నాద ॥ ఇడాపింగళలుగడచి -

నడినాడిమధ్యమునవిలచి । నాటకధారునినయు నమధ్య మున- నాడుచుపాడుచునానందింపుచు॥ నాద॥ శేషాచల గురుదలచి-నీవు- శ్వేతలింగమునుదెలసి । శ్వేతలింగము నుసేవసేసినను-పాతకంబులునుబాసిపోవునిఁక॥ నాద॥ బా గుమీఱఅగాను - భువిలోభక్తిసల్పుచును । భవభయంబు లనుబారదోలెనని -బాగుగదెలసినతేగరాయఁడని॥నాద॥

—*(దత్తాత్రేయులవారి మంగళం.)*—

౧౦౯.—రాగము సురట - ఆదితాళము.

పల్లవి.

మంగళం- మంగళం॥

అనుపల్లవి.

సద్గురుదేవా-మంగళం-మంగళం॥

చరణములు.

నాదబిందాయె బిందునాదమాయె- బిందుబీజమునం దుభేదములాయె - బిందుబీజమునందుభేదము దెలిసితే సందేహములేదాయెసర్వముతానాయె॥ మం॥ సత్తుతానా యె చిత్తుతానాయె- సత్తుచిత్తులురెండుసమరసమాయె- సత్తుచిత్తులరెండుసమరసము తెలిసితే,వర్తిలేనిజ్యోతివెలు గుతానాయె॥మంగళం॥ క్షరముతానాయెఅక్షరముతానా యె- క్షరముఅక్షరములురెండుశాశ్వతమాయె క్షరముఅ క్షరములరెంటిశాశ్వతముతెలిసితే- అమనస్కంబాయె - అంతతానాయె॥మంగళం॥ మాయకులోనాయెమాయకు మీఁదాయె-మాయయిరువదియైదు మర్మములాయె-మా

యయిరుపదిర్యెదుమ ర్మము దెలిసితే-మాయమాయమా యెమరి యేమి లేదాయె॥మం౹౹ చూపుతానాయెచూపుతా నాయె-చూపురూపులరెంటిప్రాపుతానాయె- చూపురూ పులరెంటిప్రాపు తాదెలిసితే- పాపము లేదాయెపరమపద మాయె॥ మం౹౹ నేనునీవాయెనీవునేనాయె-నీనామర్మము లన్నినిజబోధలాయె - నీనామర్మమునిజముగా తెలిసితే- మానాభిమానముమరినిల్వదాయె॥ మం॥ అంగలింగమా యె లింగఅంగమాయె-అంగలింగముసందుఅనుభవమా యె-అంగలింగము రెంటి అనుభవము తెలిసితే-లింగరూప మాయెలీలతానాయె ॥ మం ॥ గురుడుశిష్యుడాయె శిష్యు డుగురుడాయె - గురుశిష్యులసందుగుఱుతొక్కటాయె హరియుదత్తాత్రేయగురుడని తెలిసితే- యెఱుకనిత్యమా యె యేమిలేదాయె॥మంగళం॥

—*(పోకలశేషాచలాహ్వయుని మంగళం)*—

౧౦౩.—రాగము సురట - చాపుతాళము.

పల్లవి.

మంగళంమంగళం- సద్గురుదేవామంగళం- మంగళం

అనుపల్లవి.

మంగళం-మంగళం సద్గురుదేవామంగళం-మంగళం

చరణములు.

నిర్గుణధ్యానులై నిశ్చయభక్తితో- నాదిహంసలవెంట నాటిగదిరుగుచు నాటకుడున్నట్టికుండలి దెలిసిన -- నార దాదియోగులునమ్మిన దేవునకును॥మం॥ప్రణవాదినాదము

లుపికర్ల-టిల్లుచులేచి -వీనులయందునవింతగ్రమోయగ-
మనసులియ్యముచేసిమరిసద్దువినకనుమానసమందునధ్యా
నముచేయుచు॥ మం॥ సర్వాంతర్యామియై నిర్మలకారుడు
సహసా ౹రమందునసొంపుతోపవళించి సర్వసాక్షియైసర్వ
ముతానై - చలనములేనట్టి సర్వార్తగురునకు॥ మం॥ శే
షాచలయోగిని శ్రీకరంబుగనేలి - సర్వయోగులుమెచ్చని
ర్మలహృదయుడు సాకారరూపమై నిగమాంతవేద్యుడై
సృష్టిలోవెలసిన శ్రీచెంచురాజగురువునకును॥మంగళం॥

—*(నాసరుమహమ్మదుగారి మేలుకొలుపు.)*—

౧౦౪.—భూపాలరాగం - చాపుతాళం.

మేలుకొనుమీ-తత్పదంబును - మేలుకొనుమీ-త్వం
పదంబును - మేలుకొనుమీ - అసిపదంబును-మేదినిలో
వెలిని - ఆత్మామేలుకొనవే॥ మేలు ॥ మేలుకొనకున్నావు
యిహములో, మేలుకొనకున్నావు పరములో, మేలుకొ
నకున్నావు-యీయిలకాలమధ్యములో॥ఆత్మామేలుకొన॥
తోలునోటనుతాలుమాటలు - తోసిపలుకుదురింతెకాకి
ల, లేదుజననము లేదుమరణము-లేదునీకెపుడు॥ఆత్మామే
లేదుజననము లేదుమరణము - లేదుమృత్యువులేదుసర్వ
ము - లేదులేదనిపలుకు ప్రణవము - ఆదిగనుగొనుమా॥
ఆత్మామే॥ మేలులోవెలిమేలుదెలిసియు, మేలులోవెలిమే
లుగలసియు, మేలులోవెలిమేలునరసియు-మేలుకొమ్మనవే
ఆత్మా ॥ వాదులాడుచువారువీరని- భేదమున-యేమోద
మెలుగక, లేదుజననము, లేదుమరణము లేదునీకెపుడూ॥

ఆత్మా॥ ధిట్టముగ మేల్కొల్పజాలక - యిట్టియాత్మను నెన్నమానస, ధిట్టపదవని నిశ్చయించిన నీరసంబయ్యేన॥ ఆత్మామే॥ ఛాలుపుష్పయుమేలుకొమ్మని - గాలమూర్త్యలుమూలమెజిగిన, ఫాలలోచను విష్ణుకమలము - బోలజాలుదురే॥ ఆత్మా॥ ఇట్టియాత్మకునిద్రమెళుకువ-పుట్టబోదనిగుట్టుదెలిపిన, గట్టిగాలబుకరుణానాసకు వట్టిమాటలను॥ ఆత్మామేలుకొమ్మనవే॥

(మేలుకొలుపు)

౧౦౫.—రాగము. భూపాల - చాపుతాళము.

మేలుకొనవే -తారకంబున, మేలుకొనవే-రాజయోగము,మూలమువినవే-శివులిగనవే-ముక్తిగైకొనవే॥జీవా మేలుకొనవే॥ భూతపంచకమైనగృహమున - నూతగాగొనివిషయసుఖమున, దాతయీశ్వరుఁడై తిగదనీవికను మేల్కొనవే॥జీవా॥ మానసాదిగుణేంద్రియంబులు - మనసుతనియగసంచరింపఁగ, పూనితైజసుడై తిగదనీవిపుడు మేల్కొనవే॥ జీవా॥ ప్రజ్ఞలెల్లనుమాని నీనిజపాన్పుపై పవళించిసాడను। ప్రాజ్ఞుడై యానందభోగము ప్రబలమేల్కొనవే॥జీవా॥ చూడయిరువైమైదుగురునిను - చుట్టుకొనియున్నారుపసులకు। యేడుమేడలజాడగని నీవిపుడు మేల్కొనవే॥జీవా॥ ఇట్టివారలుజంటలై - మూడింటిలోనడిమింటవచ్చిరి। ఘంటకొట్టిరి వెలుగుగనియా-రింటమేల్కొనవే॥జీవా॥ పాలపశ్చిమవీధి వెంటనుతూర్పుగా - పైదిడ్డిదెఱచుక। గాలినడిచేవిధముయున్నది - కనుచు

మేల్కొనవే ॥జీవా॥

(మేలుకొలుపు)

౧౦౬.—రాగము. భూపాళం - చాపుతాళం.

పల్లవి.

హరిహరి-ఓజీవ - అనంతజన్మలెత్తివేసరితివి ॥ మేలుకో॥

అనుపల్లవి.

హంసోహమనెగురునిపాదపద్మంబులు-సేవింపగంటివి॥ మేలుకో॥

చరణములు.

శివుఁడని తెలియక జీవుండననుకొంటి - జన్మమునస మసెను ॥మేలుకో॥ మూలాధారపరాశక్తి కుండలినదుమ- కళలుప్రకాశించె ॥మేలుకో॥జీవా ॥ నాల్గుదళపద్మనదుమ గణపతితోను - వల్లభశక్తితానై యున్నశ్వాసమునా । అరునూర్లుగణపతికర్పితముగాజేసి - హంసోహమనెజీవా॥ మేలుకో॥జీవా॥ స్వాధిష్టమునబ్రహ్మసరస్వతితోగూడి - స ర్వము తానైనశ్వాసమునా ॥ ఆరువేలుబ్రహ్మకర్పితముగాఁ జేసి - హంసోహమనేజీవా-మేలుకో॥జీవా॥ మణిపూరక మునవిష్ణు - లక్ష్మితోగూడుక - సర్వము తానైనశ్వాస మునా । ఆరువేలువిష్ణుకర్పితముగాజేసి-హంసోహమనెజీ వా - మేలుకో॥జీవా॥ హృదయపద్మంబున-శివుఁడుపార్వ తితోగూడి- అంతతానై యున్నశ్వాసమునా । ఆరువేలు శివునికర్పితముగాఁజేసి - హంసోహమనేజీవామేలుకో జీవా॥ కంఠపద్మంబున జీవుఁడుమాయా శక్తినితాగూడి

అంతతానై యున్న శ్వాసమునా। అందొక్క వెయ్యి జీవి కర్పితముగాఁజేసి-హంసోహమనె జీవామేలుకో ॥ జీవా ॥ భ్రూయుగ్మమున పరమాత్మ ప్రకాశక్తితో తాగూడి- సర్వము తానై యున్న శ్వాసమునా। అందొక్క వెయ్యి పరమాత్మ కర్పితము జేసి- హంసోహమనేజీవామేలుకో॥జీవా॥ పతితపావనగంగయమునసరస్వతి - భ్రూయుగ్మమునస్నానమునరజేసి। అగ్నిసూర్యచంద్ర మండలంబులమధ్య - హంసోహమనె జీవామేలుకో ॥జీవా॥ దశవిధనాదములు దశదిక్కులనునిండి చెలగిఝుంకారములు సేయగాను। నడుమప్రణవ ఘంటనాదముఘనమాయె - దేవుఁడవై తివిమేలుకో ॥జీవా॥ సహస్రదళపద్మమందు సద్గురునితోను - స్వశక్తితానైనశ్వాసమునా। అందొక్క వెయ్యిగురునికర్పితముగాజేసి - హంసోహమనె జీవామేలుకో ॥జీవా॥ హరిహరిశ్రీగురువు పాదములసేవ - ఆనందమాయెనుమేలుకో। అఖండమైనట్టి ఆనందవారాబ్ధివాలలాడుచుజీవామేలుకో ॥జీవా॥

శ్రీమద్వేదాంతసారుండును-సచ్చిదానందరహితుండును-నాదబిందుకళాతీతుండును - ప్రకృతిద్వయదోషరహితుండునుఅశరీరుండును-అచలపరిపూర్ణుండును-శ్రీ-అచలమార్గప్రతిష్ఠాపనాచార్యుండునునైన - శ్రీ మద్రామమదుగుశివరామదీక్షితులవారికటాక్షంబున - తదీయభక్తజనులశుద్ధవేదాంత అచలకీర్తనలు.

౧౦౭.—*(శివరామదీక్షితులవారి వచనములు)*—

పదము జెందకము క్తిపదవిగలుగదు - మంచి-బుధులసేవలేకతత్వార్థబో తెలియదు- నీతనూద్భవములుఅతిసూక్ష్మములుక్షుదతృష్ణలనెవెతలులేని గురుపదము - కులముగోత్రనామధేయగుఱుతులేకనిపుడు విలయవృద్ధత్వములనువెలయబొందలేక-గుఱుతుగవర్ణావర్ణములనరయలేక -సర్వపరిపూర్ణమైయుంచుక బాధలేక - తరతరభావంబుతగులక కాలాంతరములేక - పరతత్వమైనగురుపదము ॥ పట్టిమూటకట్టరానివట్టివుత్తబట్టబయలునై - యిట్టిదియని వచియింపరాకగను బడనశక్యంబై నిండిన గురుపదము॥ నీమకర్మములనేనిష్టలేకనిపుడు- భూమ్యాదిపంచ భూతముల పొలుపులేక - కామాదిశత్రువర్గవికారిగాకధర్మార్థకామమోక్షములసత్కాంక్షలేక-భ్రామికలనుబెంపారనికేవలాత్మారాముడైనశివ - రామదీక్షితునిగురుపదము జెందకముక్తిపదవిగలుగదు ॥

—*(అప్పగురుని కీర్తన.)*—

౧౦౮.—రాగము. నాథనామక్రియ - చాపుతాళము.

పల్లవి.

అదిగోచూడండిగురుపద మిదిగోదెలియండి॥

అనుపల్లవి.

అదిగోచూడం డదరక బెదరక - కదలక
మెదలకవదలకయున్నది॥ అది॥

చరణములు.

పట్టిమాటకాదు దానిపట్టబోతె రాదు - దిట్టముగా దానిగుట్టు తెలిసితె బట్టబయలునై గట్టిగనున్నది ॥ అది ॥ మత్తులైనవారు దాని మర్మమెఱుఁగలేరు - ఉత్తదిఁగమని చిత్తమునిలిపి తెనత్తుచిత్తుగాకసమరసమైనది॥ అది ॥ నలుపు మెఱుపుగాక ధూసరి తెలుపు మెఱుపు లేక - మెలకువతో దానికీలు దెలిసితె - వెలుపలలోపల యేకమైయున్నది॥అది॥ గొప్పకొంచెమనక కను జెప్పపాటులోగా - అప్పగురునిమది నెప్పుడు తలచితె తప్పక మెందుమయొప్పగనున్నది ॥ అది ॥

—*(రామకృష్ణయ్యగారికీర్తన.)*—

౧౦౯.—రాగము. ఆనందభైరవి - అటతాళము.

పల్లవి.

వెయ్యరా - భేరివెయ్యరా - గురుమండ
లీలో-కొట్టరాధంకాకొట్టరా॥

అనుపల్లవి.

అయ్యగారిభావమందిన - అచలులకుజన్మంబులేదని ॥వె॥

చరణములు.

పంచభూతములతోను సహితమైనయెఱుకవిడువని - మించినభావంబులెల్ల వంచనలుకూడవనుచు॥ వెయ్య॥ లేఁత తోచు దేహములలో-లోతుయే మో తెలియదిలను । పాతకులు అయినవరులు ఖ్యాతిగాచెడిపోదురనుచు ॥వె॥ ముదురుమెప్పుడుసత్యమనుచు వదురుచుందురు సకలజనులు- బదులుయేమిటో చవట్టిభాగ్యహీనులకందరాదని ॥ వె ॥ ఇలను తెలియక సకలజనులు కల్వరింతురుగాని భువిలో -

సలలితనిజబోధవారికి సర్వకాలము పొందదనుచు ॥ వె ॥ లోకులమాటలు యెపుడు కాకులకూతలుయని-లోకమందునయెటుక విడువని లోకులకునర్థంబుగాదని ॥ వె ॥ మూడుమేనులునమ్మియున్నగూఢమైనాయెఱుకవిడువని। గాఢనిష్ఠనునమ్మియున్న ఖరములకు తెలియంగరాదని॥ వె ॥ రజ్జుసర్పవతుగనుండే ముజ్జగంబులువిడుచురీతిని - సజ్జనులనాశ్రయించినదుర్జనత్వము విడిచిపోవని ॥ వె ॥ వంధ్యపుత్రవతుగనుండే సంధియేమొ తెలియదిలను- బంధనములచేతదగిలేవారికీభావంబులేదని॥ వెయ్యి ॥ శివరామదీక్షితులసవరణభావంబుగనని- కావరంపుజనులకెల్లనుసావధానతగలుగదనుచు॥ వె॥ సూటిదగిలిరాజపేటబాటదెలిసిపోవనేరని-బూటకులకునిదియుగాదనిబుధులచేతను జెప్పబడునని॥ వె॥ వాసిగావల్లూరిలోనుభాసురంబుగ మెలగుచుండిన-భూసురునిభావమెప్పుడువసుధలో జెప్పంగబడునని॥ వె॥ కామకృష్ణయరచనజేసిన రహస్యవచనములోనియర్థము-భూమిమీదనుసంచరించెబుద్ధిహీనులకందరాదని॥ వెయ్యిరా॥

—*(సుబ్బకవిరాజుగారికీర్తన.)*—

౧౧౦.—రాగము. నాదనామక్రియ - ఆదితాళము.

పల్లవి.

ఏదికాజననమరణము-నిజబోధగనిన॥

అనుపల్లవి.

లేదుకామోహనరకము ॥ ఏది ॥

చరణములు.

ఏది రాజననమరణము లేము రా పరిపూర్ణమందున- వేద
శాస్త్రాభ్యాసులను-మతవాదులను విడనాడెవారికి॥ ఏది॥
తానువచ్చిన చోటు దెలియదు - తనతోటిసర్వముతర్లిపో
య్యేబాట దెలియదు - లేనిపోనిస్వప్నమందున యేనుగు
లుగుఱ్ఱాలురథములు సేనలుసేనాధిపతులు యోనిసంభవ
మైనతనువులు॥ఏది॥ రాజు లేడుమంత్రి లేడురా - రాజొక్క
డుంటే-రాజుకడియుమెందు కౌనురా - రాజు లేనికయ్య
మాయెను రాజ్యకాంతులుదబ్బరాయెను - వాజపేయులు
సోమయాజులు వాంఛకలలోవార్తలాయెను॥ఏది॥ దిక్కు
లేనిదొరతనము-దిక్కు నేదుంటే- నిక్కముయీజగములా
నురా-దిక్కు లేనితనువులపై పెక్కు శాస్త్రములగాధ
ఒక్క రెప్పపాటులోపల బొక్క పెట్టునిక్కు జీవుల ॥ ఏది ॥
ఎన్నటికినమ్మరానిది-క్షణభంగురమిది - యెన్ని పేర్లుపెట్టు
కొన్నది - తన్నుదానుగన్న మోక్షంబన్న మాటలుసున్న
లాయెను- ఉన్న దేపరిపూర్ణమందుననిన్న నే తెరదీసి నప్పు
డే॥ఏది॥ తల్లియీలింగాంగమందురు-తర్వాతదాని-పిల్లలు
స్థూలాంగమందురు - తల్లిస్వప్నముపిల్లజాగ్రతతల్లి దారిపి
ల్లకాయెను-యెల్లవారిబ్రతుకుభాగ్యము లెల్లజూడను తె
ల్లనాయెను॥ఏది॥ వింతవింతలుతోలుబొమ్మలు-పరిపూర్ణజల
ధిలో-మునతలుయీకీలుబొమ్మలు - భ్రాంతిరహితమైనగు
రుని చెంతజేరిషోడశాక్షరి-సంతతముద్వాదశాక్షరి చింత
నజేసెడువారికి॥ఏది॥ నీవుబయలులోపలుంటివి-నీయందుబ
యలు-నిండియున్న దెఱుఁగవైతివి- నీవుబయలుసూచనై

తేనిమిషమాత్రమునిలువలేవు- కేవలమునీశావలీవలస్థావరము పరిపూర్ణమాయెను॥ఏది॥ నందియముతీరనేటికి-మాయిందుకూరి-యిందుధరునిశిష్యకోటికి- యెందరులేదన్నబయలుయెందుజూచినసందులేకను - అందరిలోసుబ్బకవిశాజనుభవార్థమునిచటదెల్పెను ॥ ఏదిరా ॥

—*(కాలువకోటప్పగారియచలకీర్తన.)*—

౧౧౧.—రాగము. తోడి - చాపుతాళము.

ప ల్ల

నమ్మిశిష్యులగాంచుమని శివరామదీక్షితు లన్నది॥

అ ను ప ల్ల వి.

కమ్ముకొనిబ్రంహ్మాండమంతయుకదలకగూడుచున్నది॥ న॥

చ ర ణ ము లు.

చలికిమెండకువానకెప్పుడుఅలసటేమియులేనిది-పలుకుభావమ్ముంటదదిగో పరబ్రహ్మరూపది ॥ నమ్మి ॥ ఆదిమధ్యాంతములు లేని యచలమైతానున్నది-సూదిమోపనుసందులేకను చూడశక్యముగానిది ॥ నమ్మి ॥ పరమపదకైలాసభావముగురువరేణ్యులకెఱుకది - ధరణిలోపలమూఢమతులకుందలంచనలవియుగానిది॥ నమ్మి ॥ పుట్టుగిట్టులుచారయకెప్పుడుబట్ట బయలై యున్నది - గుట్టుదెలియకనరులుయముని పట్టుబడిచనిపోయెది ॥నమ్మి॥ పంచభూతములెఱుకగూడి ప్రపంచరూపకమైనది - గాంచనేరకదుర్జనావళి ఘనముసీచములెన్నది ॥నమ్మి॥ జతలుదాల్చిజపితులైననుపుడమినదిగనరానిది - ఘడియలోగనవచ్చుగురునిక

భిముఖంబై యున్నది॥నమ్మి॥ కులమునాచారంబులెన్ని న
కుటిలులనుఖండించెది - చలనయచలవుసంధి తెలిసినజగ
ద్గురువులమహిమది ॥నమ్మి॥ కలయుమేల్కనిగాంచియణగి
నక్రమముగానేగుచుంటది - ఎఱుకజేసిన వేదశాస్త్రము తె
ఱుకకేవినసొంపవి ॥నమ్మి॥ ఎఱుకచూచి మెఱుకబాసిమె
ఱుకెచనిపోచున్నది - ఎఱుకబాసినబ్రహ్మవేత్తలుయెఱుగ
నికనేమున్నది ॥నమ్మి॥ నామరూపక్రియలు లేకనునరులకది
గనరానిది - స్వామిగాలబుగారికృపనుభక్తులపరమైనది॥
నమ్మి॥ సాధనేమియులేక సద్గురుబోధరూపకమైనది- గాధ
లన్నియుపీడజేసిన గాలబుగురుకరుణది ॥నమ్మి॥ ఎఱుకజగ
ములున్నవనిబయలెన్నడెఱుంగకనున్నది- మీఱుకసద్గురు
సాక్షిశిష్యులకోరియుపదేశించెది॥నమ్మి॥దారిదప్పినూతగూ
లినధనికునిచందంబది-అరుగుకరుగు పరుగువరుగుమొరు
గుతరుగులులేనిది॥నమ్మి॥హరిహరబ్రహ్మాదియోగులుపరమ
పదమనదగినది- గురుకీలుదెలిసినభాగవతులకృష్ణదాసుని
కవితది ॥నమ్మి॥ చెప్పెద్వాదశిగురుడుగాలబుజేరియూరికె
యున్నది -తప్పెషోడశికాల్వకోటప్పబయలై యున్నది॥న॥

—*(పోకల శేషాచలాఖ్యుని అచలకీర్తనలు)*—

౧౧౨—రాగము నాట - ఏకతాళము.

పల్లవి.

వందనంబారించెద సందియంబులెల్లపీడి-సదా॥

అనుపల్లవి.

మందహాససుందరపూర్ణేందువదనగురునికిపుడు॥వంద॥

చ ర ణ ము లు.

నాదబిందుకళాతీత-ద్వాదశాతురీభావము - మోదము లరసాదరమునబోధ చేసినసాధునకును ॥వందనం॥ మిథ్యాజగద్భ్రాంతిభ్రమమధ్యగతాపోజ్యోతి- తథ్యమనుచు దెలియజేసినబోధగురుస్వాములకును ॥వంద॥ దారుపురుషరీతిగాను అరయ షోడశాతురనుచు - కరమురక్తి దెలిపినవరగుణామణికినేడు ॥వంద॥ శశివిషాణములభంగినశ్వరంబాయెటులకయనుచు అశేషపరిపూర్ణమిచ్చిన-శేషాచలుని గురునికిపుడు ॥వందనం॥

౧౧౩.—రాగము ధన్యాసి - ఆదితాళము.

ప ల్ల వి.

భ్రాంతినిరసనంబయ్యెడి భావాభావాతీతముగనరయ్యా॥

అ ను ప ల్ల వి.

శాంతస్వాంతులగుచునుమీరు
విశ్రాంతిమార్గమిదివినరయ్యా॥

చ ర ణ ము లు.

అతులితశుద్ధస్ఫటికసంకాశాపో - జ్యోతియేమెటుకని దెలియరయ్యా-అతిధీరతతో నాకుటుకనుగడచిన - గతియేసద్గతిగనరయ్యా॥భ్రాంతి॥ మృగతృష్ణాంబుగ్రహణసామర్థ్యము-అగణితసాహసగుణవంతులకునుగలదా - తగనారీతిగ భ్రమమూలంబగు - జగద్వర్తనంబనిదెలుగరయ్యా॥భ్రాంతి॥తురాతురంబులమీరినట్టియాపరవస్తుసాంగత్యముగానరయ్యా - హారిహారహిరణ్యగర్భ్రముఖుల-

పరమనిక్షేపమేపరిపూర్ణమయ్యా ॥భ్రాంతి॥ కళికజలస్థచం
ద్రప్రతిఫలవత్ - అలరుచున్నదికూటస్థమెటులక - పలుదె
అంగులనుభ్రమలువలదిక ను-చలనరహితా శేషాచలము
నగనరయ్యా ॥భ్రాంతి॥

౧౧౮.—రాగము నాదనామక్రియ - ఆటతాళము.

పల్లవి.

ఏమియుగానిదిది-ఇదియేమోగాని

అనుపల్లవి.

యేమనరాదిది ॥ఏమియు॥

చరణములు.

నాదబిందులుగాకనామరూపములేక - వాదభేదములే
కపాడుకయున్నది॥ఏమి॥ఎటుకముఖులులేక యెగువదిగు
వలుకాక - యేమియునరాక యేకమైయున్నది ॥ఏమి॥ ప్ర
కృతిద్వయములేక బీజజడములుగాక - కనులపండువుగాను
గనుపించుచున్నది ॥ఏమి॥ ఆనందమునుగాక ఆదితుదలులే
క - అఖండరూపమైఅంతటనున్నది॥ఏమి॥ సత్తుచిత్తులుగాక
సాక్షిత్వమునులేక - చలనమించుకలేక స్థిరముగనున్నది॥
ఏమి॥పలుకన్నబలుకకతలపన్నదెటుగక - చలికియులికిపడ
కనిలచితానున్నది ॥ఏమి॥ కాలాకాలములులేక కారణము
నుగాక - కదలకమెదలకకళాతీతమైనది॥ఏమి॥ భక్తియోగ
ముగాకశక్తిజ్ఞానముగాక - పరమభాగవతులకుపరిపూర్ణమై
నది॥ఏమి॥సద్గురుకరుణచే శేషాచలాహ్వయుఁడు - సాంపు
లో జెలిసినస్వామియచలబ్రహ్మం ॥ఏమియు॥

౧౧౫.—రాగము-పున్నాగవరాళి - ఆదితాళము.

పల్లవి.

ఎంతోవింతగనున్నదమ్మ-సద్గురునిపదము॥

అనుపల్లవి.

ఎంతోవింతగనున్నదమ్మ ॥సద్గురుని॥

చరణములు.

ఎంతోవింతగనున్నదియెందునుతానేకమై-సందియం బులులేకనెప్పుడుసాక్షిరూపముగానిగురుపదము ॥ఎంతో॥ శివుడువిష్ణువుగాకసృష్టికర్తయుగాక-సత్తుచిత్తులుగానిసత్యమైనగురుపదము॥ఎంతో॥నామరూపములేక నారాయణుడుగాక -నాదబిందుకళాతీతమైనగురుపదము॥ఎంతో॥ ఆదిశక్తియుగాకఆధారమునులేక- ఆపోజ్యోతియుగానిఅఖండమైనగురుపదము ॥ఎంతో॥ అట్టిదిట్టిదనరాకఆత్మానాత్మలుగాక -ప్రకృతిద్వయములేకభాసిల్లుగురుపదము ॥ ఎంతో ॥ అచలగురునికరుణచే శేషాచలాహ్వయుఁడు - ప్రపంచభ్రాంతులులేని పరిపూర్ణగురుపదము ॥ ఎంతోవింతగ ॥

౧౧౬.—రాగము - నాదనామక్రియ-చాపుతాళము.

పల్లవి.

వినరానదానందయోగి-నీవు ।

అనుపల్లవి.

విననేర్తువనివిశదపఱుతువైరాగి-వినరా॥

చరణములు.

మూడుయేరులుకూడినచోట-దాని-మూలమెఱుగకనీవుమఱియుచున్నావు॥వినరా॥ వచ్చిదానందమునమునిపో

లాహ్వాయుఁడు-చెప్పినభావముచర్చించిచూడరా॥యోగి॥

—*(వెంకటరావువారికీర్తన)*—

౧౧౯.—రాగం ఎఱుకులకాంభోది - అటతాళము.

పల్లవి.

ఆహాప్రపంచరహితమె - ఆదిమంత్రము॥

అనుపల్లవి.

మనశేషాచలగురుడుచెప్పిన - అచలమంత్రము ॥ఆహా॥

చరణములు.

ఆదితుదలులేనిదయ్యె ద్వాదశాక్షరిమంత్రము-వృత్తి ప్రకృతిద్వయరహితమే పెద్దమంత్రము ॥ఆహా॥ సాధకవిద్యలకందదయ్యాస్వామిమంత్రము- ద్వంద్వములనునశింపజేసేదొడ్డమంత్రము ॥ఆహా॥ వరయోగులకు నలవికాదు వేదాంతమంత్రము- పరమజ్ఞానులుపట్టరానిపరిపూర్ణమంత్రము ॥ ఆహా ॥ కాలాకాలములేకగనుపించుమంత్రము - మూలములేనిఎఱుకనువిడిచేముఖ్యమంత్రము ॥ ఆహా॥ రూపనామక్రియలులేనిపరిపూర్ణమంత్రము-గురు - గోప్యమైయిట్టిదట్టి దనరాకుండు విమలమంత్రము ॥ఆహా॥ ఎండమావులపగిదినుండుబ్రహ్మాండమంత్రము-కడుధీరముతోతెలుసుకొనినషోడశాక్షరిమంత్రము ॥ఆహా॥ తనువులునాల్గునులేనిపరతత్వమంత్రము - కనులుమూసిన తెరచినసదాగనుపించుమంత్రము ॥ఆ॥-పరాపరంబులుగడచినది పరిపూర్ణమంత్రము - పరమపదమైనయాబట్టబయలేమంత్రము॥ఆ॥ఎఱుకమరుపులులేనివేదాంతమంత్రము-

ధరణిలో వెలసిన వేంకటదాసుడు తరించిన మంత్రము ॥అహో॥

౧౩౦.—రాగము నట - చాపుతాళము.

పల్లవి.

మంగళం మంగళం-కేవెలాత్మా-మంగళం - మంగళం

అనుపల్లవి.

మంగళం మంగళం- కేలాత్మా - మంగళం - మంగళం॥

చరణములు.

మనోవాచామగోచరంబునునై మహాదహంకృతి రహితంబునునై -జననమరణసరణిగనుబడకను జేయుఘనతరా వ్యక్తావ్యక్తము గడచినయచలము ॥మంగ॥మిథ్యాప్రపంచమువంధ్యాసూనునిపగిది-తద్గితకరణములుచిత్తాదులును-అధ్యారోపాపవాదంబులునుగాని-బోధమాత్రముఅధిష్ఠానాతీతము॥మంగ॥పంచభూతములనక పంచవర్ణములనక - అంచితజ్ఞానపంచేంద్రియములనక-పంచబ్రహ్మలు పంచాశద్వర్ణములనక - పంచవింశతిమీాఱినచంచలరహితము॥మం॥ సుతనరపశుపక్షిక్రిముకీటకాది-చరములుస్థావరసంతతియునుగాక-పరమేష్టివిష్ణుశివాదులునుగాక - పరాపరంబులుగానిత్యరాత్పరాన్యము॥మంగ॥సద్గు... చ ళాహ్వయుఁడు శ్రద్ధతో దెలిసినశు...ము- భేదరహిత ముసాధకాసాధ్యమునాదబిందుక...తపరిపూర్ణము॥మం॥

౧౩౦-తత్త్వకీర్తనలు...పూర్ణము. 15408

10875

రాజయోగ అష్టాంగయోగములు.

యమ = వైరాగ్యము గలగడము.

నియమ = పూర్ణభక్తిని పొందడము.

ఆసన = సదా సంతోషమును పొందడము.

ప్రాణాయామ = మనోవృత్తులు నిలుపుట.

ప్రత్యాహార = నిత్యానంద వృత్తిని పొందడము.

ధ్యాన = సదా చిన్మయ స్వరూపమును జూచుట.

ధారణ = నిశ్చల దృష్టిని ధరించుట.

సమాధి = పరిపూర్ణాచలమందు నిరంతరము పొందడమే పూర్ణసమాధి.

జ్ఞాని వ్యవహారములు.

1 వచ్చినది విడువడు, 2 రానిదికోరడు, 3 సహజము మానడు, 4 అన్యోన్యానియందు యాశించడు, 5 కానిదానియందు కోరికయుంచడు, 6 వెనుకటిదానియందు వేడుకయుంచడు, 7 ముందుదానియందు ముచ్చటించడు, 8 అసత్యము పూనడు, 9 నిష్ఠ మరువడు, 10 నేను చేస్తానని యనడు, 11 వినరానిది వినడు. ఈరీతిని నియములుంచేవాడే జ్ఞాని యనంబడును సుమా?

ప్రశ్న:—విదేహకైవల్యము దేహేంద్రియాదులలో దేనికి సిద్ధించును?

ఉత్తరవు:—పంచమహాభూత నిర్మితంబులైన దేహేం
యాదులకు మోక్షము గావలయు నంటిమా? ఆత్మ
వాసస్థానమైన యీ శరీరము యెముకలు, నరముల
మాంసము, చర్మము మొదలైనవాటితో నొక గృ
మువలె నిర్మింపఁబడిన జీవత్వము గలిగి సర్వముచేఁ
చున్నను చేతనత్వముగల యాత్మ వస్తువు దీనికం
వేరై యుండుటచేత కేవల జడస్వభావంబైన దేహ
మునకు బంధమోక్షములు లేవనిన్ని, మఱియు ని
యములకు మోక్షము గావలయు నంటిమా? జ్ఞా
ద్రియములైనన్ను కర్మేంద్రియములైనన్ను రథము
హాశ్వములవలె దేహమునకు వాహకములై బుద్ధియ
సారథివలన దేహమును నడిపించుటయు బుద్ధి సహా
ములేకుండిన తమ కృత్యములు జేయనేరక జడస్వ
ములై యుండుట వలన జడములయిన యింద్రియ
లకున్ను బంధమోక్షములు లేవనిన్ని, మరియు ప్ర
ములకు మోక్షము గావలయునంటిమా జీవరూప
ప్రాణవాయువు దేహమునకు చేతనత్వమునిచ్చి దే
ద్రియాదుల నడిపించినను గడియారపు యంత్రము
స్వభావముచే చలించుటయేగాని తానేమియు నె
కుండుటవలన ప్రాణరూపమైన జీవహంసయున్ను
మనిన్ని చెప్పఁబడుచున్నది. లేక జీవరూపమైన ప్ర